Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 192 పేజీలు 8 వెల : 5 శనివారం 31 జనవరి 2026

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉత్తేజిత తెలుగు దినపత్రికకు మరియు UV9 కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను

ఉత్తేజిత దినపత్రిక UV9

Contact : 94401 40418, 63038 17489



2లో..

## ఇన్నాళ్లూ తిరుమల లడ్డూపై దుమ్మెత్తి పోసారు

ఇప్పుడేమో జంతువుల కొవ్వు లేదన్నాక మౌనమా

చంద్రబాబు. పవన్‌ల తీరుపై మండిపడ్డ అంబటి



2లో..

## ప్రశంసలు కాదు.. పనిపై శ్రద్ధ పెట్టండి

ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాల్సిందే

ఉత్తరాంధ్ర పంచాయితీ అధికారులతో డిప్యూటి సిఎం పవన్

**ఒక్కరోజులోనే 5లక్షల కోట్లకు క్రాష్**

**సాయంత్రానికి తిరిగి పుంజుకున్న మార్కెట్**

భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు, వాణిజ్యయుద్ధాల నేపథ్యంలో కరెన్సీ స్థిరత్వంపై ఆందోళనలు, ద్రవ్యోల్బణ భయాలు, వడ్డీరేట్లపై అస్పష్టత వంటి అనేక కారణాలతో ఈ మధ్య మదుపర్లు బంగారం, వెండి లోహాల్లో పెట్టుబడులను సురక్షిత సాధనంగా భావించారు.




# బంగారం ధరల్లో ఒడిదుడుకులు



## 4 లక్షల ఉద్యోగాల కల్పనకు కృషి

కాకినాడ: 4 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని.. అందులో 80 శాతం స్థానికులకే ఇస్తామని రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేసి, మందులు అందుబాటులో తెచ్చామన్నారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల తలెత్తుతున్న ఇబ్బందులు తన దృష్టికి వచ్చాయని, త్వరలో పరిష్కారం చేస్తామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. కాకినాడలో పర్యటించిన జేఎన్‌టీయూలో విద్యార్థులతో లోకేశ్ ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాదయాత్ర చేసిన తర్వాత చాలా విషయాలు నేర్చుకున్నానని తెలిపారు. ప్రతి నెలా విద్యార్థులతో మాట్లాడతానని.. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి నెలా నిర్వహిస్తామని తెలిపారు. తాను చిన్నప్పుడు బట్టీ పట్టి చదవలేదని, పాఠం మొత్తం విని నేర్చుకునేవాడినని గుర్తుచేశారు. కుంభమేళా కార్యక్రమం చూసి క్రౌడ్ మేనేజ్‌మెంట్ నేర్చుకున్నానని తెలిపారు. 'డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను మొదటిసారి హైదరాబాద్‌లో చంద్రబాబు ఇంటికి భోజనానికి పిలిచినప్పుడు చూశాను.

# భవిష్యత్ భారత్‌పై అవగాహన పెంచుకోవాలి





చిత్తూరు: భవిష్యత్ భారతదేశం ఎలా ఉండబోతోందనే అంశంపై విద్యార్థులు కూడా అవగాహన పెంచుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా మారుతున్న పరిణామాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలి. అలా అందిపుచ్చుకోవడం వల్లే ఐటీ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వాళ్లు విస్తరించారని అన్నారు. చిత్తూరు జిల్లా గుడుపల్లి మండలంలో అగస్త్య విద్యాచల్ అకాడమీ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన టీచర్ల ట్రైనింగ్ సెంటర్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. రూ.3 కోట్ల వ్యయంతో 11 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఏడాదికి 5 వేల మంది టీచర్లు, స్కూల్ లీడర్లను తీర్చిదిద్దేలా శిక్షణ ఇవ్వనున్నట్టు ఆగస్త్య విద్యాచల్ అకాడమీ ప్రతినిధులు తెలిపారు. అనంతరం అకాడమీ ప్రాగంణంలోనే లెర్నర్స్ అకామిడేషన్ ఫెసిలిటీ సెంటర్‌కు చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆగస్త్య అకాడమీ ఆడిటోరియంలో విద్యార్థులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. అప్పట్లో ఐటీని ప్రమోట్ చేశాను.. ఇప్పుడు ఏఐ గురించి అందరూ ఆలోచన చేయాలని చెబుతున్నా. విద్యార్థులు ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలి.. భవిష్యత్ మనదే. రాబోయే రోజుల్లో మరిన్ని కొత్త ఆవిష్కరణలు వస్తాయని అన్నారు. . కొత్త ఆవిష్కరణలకు, స్టార్టప్ కంపెనీలకు అవకాశాలు దక్కేలా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పెట్టాం. డ్రోన్, స్పేస్ సిటీ వంటి వాటితో ఏపీని అభివృద్ధి చేస్తున్నాం. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు.. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను గమనించాలని వారికి సూచించారు. విద్యుత్ రంగంలో మార్పులు వస్తున్నాయి.. అందుకే విద్యుత్ కొనుగోలు ఛార్జీలు తగ్గించగలిగాం . టెక్నాలజీ అందిపుచ్చుకుంటే విద్యుత్ ఛార్జీలను తగ్గించవచ్చు. కుప్పంను ప్రయోగశాలగా చూస్తా.. ఇక్కడికి అన్ని రకాల టెక్నాలజీలు తెస్తున్నాం. హంద్రీ-నీవా ద్వారా కుప్పం వరకు నీళ్లు తెచ్చాం.. నీటి భద్రత కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. నీటి సంరక్షణ విషయంలో ఆగస్త్య అకాడమీ ప్రతినిధులు వినూత్నంగా ఆలోచన చేయాలి. నీటి సంరక్షణ, నీటి సద్వినియోగం విషయంలో కుప్పంలో పైలెట్ ప్రాజెక్టు చేపడదాం అని చంద్రబాబు తెలిపారు



## హార్వర్డ్ వర్సిటీలో సిఎం రేవంత్ శిక్షణ

### వారం రోజుల సర్టిఫికెట్ కోర్సు పూర్తి

కేస్ స్టడీలు, గ్రూప్ డిస్కషన్లు, కన్సల్టేటివ్ వర్క్‌లతో కూడిన ఇంటెన్సివ్ ప్రోగ్రామ్‌లో భాగంగా అధికారం, నాయకత్వం, సంఘర్షణలు, అనిశ్చితి వంటి అంశాలపై శిక్షణ పొందారు.



2లో..

## కెసిఆర్‌కు సిట్ షాక్

మరోమారు నోటీసులు జారీ

ఫామ్‌హౌజ్ విచారణ కుదరదని స్పష్టీకరణ

నందినగర్ ఇంట్లోనే విచారిస్తామని వెల్లడి

ఆదివారం 3గంటలకు విచారణకు సిద్దంగా ఉండాలని నోటీస్

న్యాయనిపుణులతో చర్చించి నోటీసులు ఇచ్చిన సిట్

**మరో రోజు విచారణకు పిలిస్తే తప్పకుండా హాజరవుతానని, విచారణ కోసం వేరే తేదీ నిర్ణయించాలని సిట్ అధికారులకు విజ్ఞప్తి చేశారు.**

# జనసంద్రమైన మేడారం



2లో..

**భారీగా తరలివచ్చిన భక్తులు**

**క్యూలైన్లలో గంటలతరబడి నిరీక్షణ**

దీంతో మేడారం జాతరలో కీలక ఘట్టం ఆవిష్కృతమై నట్లయింది. గురువారం అర్ధరాత్రి నుంచి వనదేవతలకు భక్తులు మొక్కులు చెల్లించుకుంటున్నారు.

# తెలంగాణలో ముగిసిన మున్సిపల్ నామినేషన్ల ఘట్టం



హైదరాబాద్: తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల గడువు ముగిసింది. ఆఖరి రోజు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలయ్యాయి. శుక్రవారం సాయంత్రం 5 గంటలకు నామినేషన్‌ల దాఖలుకు గడువు మగియగా.. అప్పటికే క్యూలైన్‌లలో ఉన్నవారు నామినేషన్‌లు వేసేందుకు అనుమతించారు. శనివారం అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. నామినేషన్‌ల ఉపసంహరణకు ఫిబ్రవరి 3 వరకు గడువు విధించారు. కాగా ఫిబ్రవరి 11న రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు పోలింగ్ జరగనుంది. మొత్తం 2,996 వార్డులు, డివిజన్లకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఫిబ్రవరి 13న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. మున్సిపల్ ఎన్నికల ఫిర్యాదులకు రాష్ట్ర ఎన్నికల సంఘం 'టీఈ పోల్' మొబైల్ యాప్ ఏర్పాటు చేసింది. వెబ్‌సైట్ ద్వారా కూడా ఫిర్యాదులకు అవకాశం కల్పించినట్టు ఎస్‌ఈసీ తెలిపింది. చివరి రోజు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలయ్యాయి. సాయంత్రం 5 గంటలకు నామినేషన్ గడువు మగియగా.. అప్పటి వరకు క్యూలైన్‌లో ఉన్న వారిని నామినేషన్ వేసేందుకు అనుమతించారు. శనివారం అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన జరగనుంది. ఫిబ్రవరి 3 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంది.అదే రోజు ౖ÷నైల్ అభ్యర్థులకు గుర్తులు కేటాయిస్తుంది ఈసీ. మొత్తం 2,996 వార్డులకు ఎన్నికలు నిర్వహిస్తుండగా.. 8203 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఓట్ల కౌంటింగ్ కోసం 136 కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఫిబ్రవరి 3 వరకు విత్ డ్రాలు నిర్వహించి అదే రోజు అభ్యర్థులకు గుర్తులను కేటాయిస్తారు. ఫిబ్రవరి 11న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో 48 గంటల ముందే ప్రచారం ముగుస్తుంది. అంటే వచ్చే ఫిబ్రవరి 9వ తేదీన ప్రచారం బంద్ అవుతుంది. ఈ లెక్కన అభ్యర్థులు కేవలం ఆరు రోజులు మాత్రమే ప్రచారం చేయాల్సి ఉంటుంది.చివరిరోజు గజ్వేల్‌లో బిజెపి అభ్యర్థి నామినేషన్‌లో మెదక్ ఎంపి రఘునందన్ రావు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.

# తెలంగాణ ప్రాజెక్టులకు పాతర



హైదరాబాద్: ఏపీ సీఎం చంద్రబాబుతో సీఎం రేవంత్‌రెడ్డి దోస్తీ కట్టి తెలంగాణకు అన్యాయం చేస్తున్నడని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శించారు. చంద్రబాబుతో దోస్తీ కోసం రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న రేవంత్‌రెడ్డిని తెలంగాణ సమాజం క్షమించదని అన్నారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్ పెట్టి హరీష్‌రావు మాట్లాడారు. కేసీఆర్ హయాంలో కేంద్రానికి 10 డీపీఆర్‌లు పంపి ఏడు ప్రాజెక్టులకు అనుమతులు తెచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ఒక్క అనుమతి కూడా తేలేదని ఎద్దేవా చేశారు. 'ఢిల్లీ మీటింగ్‌కు వెళ్లేందుకు ఆదిత్యనాథ్ మినహా తెలంగాణ సోయి కలిగిన ఒక్క ఇంజినీర్ దొరకలేదా..?' అని హరీష్‌రావు ప్రశ్నించారు. మన తెలంగాణ నీళ్లను ఏపీకి తీసుకువెళ్లే కుట్ర ఇది. తెలంగాణ సోయి ఉన్న ఒక్క ఇంజినీర్ దొరకలేదా..? దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్నట్లు చేస్తున్నారు. పోనుపోను అంటూనే మీటింగ్‌లకు అటెండ్ కావడం ఏమిటి..? తెలంగాణ నీటి హక్కులను గంపగుత్తగా ఏపీకి అప్పజెప్పడమే మీ చర్చల లక్ష్యమా..?' అని ప్రశ్నించారు. సమైక్య పాలనలో మనకు నీటి వాటాల్లో తీరని అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీ.. నేడు మరో చారిత్రక ద్రోహం చేస్తున్నదని మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శించారు. ఇవాళ్టి ఇరిగేషన్ మీటింగ్ ద్వారా రాష్ట్ర కాంగ్రెస్ సర్కారు తెలంగాణకు మరణశాసనం రాయబోతున్నదని చెప్పారు. పోలవరం నల్లమలసాగర్ విషయంలో రేవంత్ ప్రభుత్వం ఒక పద్ధతి ప్రకారం ఏపీకి సహకరిస్తున్నది. ఆ కుట్రల తీరును ఒకసారి గమనించండి. పోను పోను అనుకుంటూనే ౖ÷శివంత్ రెడ్డి నాడు డిల్లీ మీటింగ్‌కు వెళ్ళాడు. ఎజెండాలో లేదంటూనే బనకచర్లపై చర్చ జరిపాడు. పెట్టబోను అంటూనే సంతకంపెట్టి తెలంగాణ నదీ జలాల హక్కులను కాలరాశాడు. వేయను అంటూనే కమిటీవేసి ఏపీ జలదోపిడీకి రెడ్ కార్పెట్ వేశాడు. టెండర్ చివరి తేదీ అయిపోయాక సుప్రీంకోర్టుకు వెళ్ళి నల్లమలసాగర్ ప్రాజెక్టుకు పరోక్షంగా అంగీకారం తెలిపాడు. పసలేని రిట్ వేసి పరిపూర్ణంగా నల్లమలసాగర్‌కు మద్దతు ప్రకటించాడు' అని రేవంత్ కుట్రలను వెల్లడించాడు.

చంద్రబాబుకు రేవంత్ గురుదక్షిణ చెల్లిస్తున్నడు. ఏపీ ఒత్తిడితో ఇవాళ జరుగుతున్న ఢిల్లీ మీటింగ్‌లో ఇంజినీర్లు పాల్గొంటున్నారు. ఇది పేరుకు జలవివాదాల మీటింగ్ కానీ, మన 200 టీఎంసీల నీటిని గంపగుత్తగా తరలించుకుపోయే నల్లమలసాగర్ అనే ప్రాజెక్టుకు సంబంధించిన కుట్ర. ఇలాగే గతంలో కేంద్ర జలశక్తి శాఖ నిర్వహించిన సమావేశంలో ఏపీ ఈ ప్రాజెక్టునే ఏకైక ఎజెండాగా ముందుపెట్టింది. ఇప్పుడు కూడా ఏపీ పాలకులు నల్లమలసాగర్ లింకు ప్రాజెక్టునే తెరమీదకు తెచ్చి చర్చ చేస్తున్నరు' అని హరీష్‌రావు విమర్శించారు. కేసీఆర్ హయాంలో గోదావరిలో 400 టీఎంసీలకు కేంద్రం నుంచి అనుమతులు తెచ్చారు. గోదావరి మీద 10 డీపీఆర్‌లు పంపి.. 7 ప్రాజెక్టులకు అనుమతులు సాధించారు. రెండేళ్లలో ఒక్క డీపీఆర్ పంపింది లేదు. ఒక్క అనుమతి తెచ్చింది లేదు. వార్ధా, కాళేశ్వరం మూడు టీఎంసీలకు సగం అనుమతులు వస్తే, పూర్తి చేయకుండా డీపీఆర్‌లు వాపస్ చేసింది. రేవంత్‌రెడ్డి పాలనలో డీపీఆర్‌లు వాపస్ వచ్చిన పరిస్థితి. నువు మన డీపీఆర్‌లు వాపస్ తెచ్చుకుంటవు, నల్లమలసాగర్‌కు జెండా ఊపుతవు. అలాంటి చంద్రబాబుతో దోస్తీ కట్టి, తెలంగాణకు తీరని అన్యాయం చేసేందుకు సిద్ధమైన రేవంత్ రెడ్డీ నిన్ను

తెలంగాణ సమాజం క్షమించదు' అని హరీష్‌రావు వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ నీటిని ఒడిసిపట్టిండ్రని, ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి విడిచిపెట్టిండని హరీష్‌రావు మండిపడ్డారు. ఏపీ పాలకులతో కలిసి తెలంగాణకు జలద్రోహం చేస్తున్నడని విమర్శించారు. రేవంత్‌రెడ్డి దుర్మార్గాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడుతామని హెచ్చరించారు. కేసీఆర్ పాలన గురించి ఎకనామిక్ సర్వే రిపోర్టే స్పష్టం చేసింది. తెలంగాణ అద్భుతమైన ప్రగతి సాధించింది. రెండు కోట్ల 20 లక్షల ఎకరాలు మాగాణిగా మారింది. కాళేశ్వరం, మిషన్ కాకతీయ ద్వారా అద్భుతమైన ఆయకట్టు వచ్చింది. కాళేశ్వరం ద్వారా 17 లక్షల 823 ఎకరాల స్థిరీకరణ, మిషన్ కాకతీయ ద్వారా పదిహేను లక్షల ఎకరాల ఆయకట్టు సాధ్యమైంది. 32 లక్షల ఎకరాల ఆయకట్టు బీఆర్ఎస్ సాధించింది' అని మాజీ మంత్రి చెప్పారు. 'బీజేపీ నేతలు బండి సంజయ్, కిషన్ రెడ్డి ఇప్పటికైనా నోరు పారేసుకోవడం మానుకుంటే మంచిది. కేంద్రంలోని మీ ప్రభుత్వమే తెలంగాణ ప్రగతిపథాన్ని వివరిచింది. కళ్లు తెరవండి అనవసరంగా బీఆర్ఎస్ మీద నోళ్లు పారేసుకోకండి' అని హరీష్‌రావు బీజేపీ నేతలకు హితవు పలికారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఢిల్లీ మీటింగ్‌ను బాయ్‌కాట్ చేయాలని డిమాండ్ చేశారు. పాలకులకు ఢిల్లీకి, దావోస్‌కు తిరగడమే తప్ప పాలన మీద దృష్టి లేదని విమర్శించారు. బీఆర్ఎస్ సేద్యంపై దృష్టిసారిస్తే, రేవంత్ చోద్యం చూస్తున్నడని ఆరోపించారు.

# కెసిఆర్‌కు సిట్ షాక్



హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బిగ్ షాక్ తగిలింది. సిట్ అధికారులు శుక్రవారం మరోసారి ఆయనకు నోటీసులు ఇచ్చారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కాకుండా హైదరాబాద్‌లోనే కేసీఆర్‌ను విచారించాలని నిర్ణయించారు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు అందుబాటులో ఉండాలని తెలిపారు. కాగా, నిన్న( గురువారం) సిట్ అధికారులు కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి సిట్ అధికారులు వెళ్లి నోటీసులు అందజేశారు. శుక్రవారం మధ్యాహ్నం 3:00 గంటలకు విచారణకు అందుబాటు లో ఉండాలని నోటీసులో స్పష్టం చేశారు. ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ లోనే విచారించాలన్న కేసీఆర్ అభ్యర్థనను సిట్ తిరస్కరించింది. హైదరాబాద్ నందినగర్లోని నివాసంలో అందుబాటులో ఉండాలని కేసీఆర్ కు సూచించింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు హాజరుకావాలని జనవరి 29న 160 సీఆర్ పీసీ కింద సిట్ నోటీసులు జారీ చేసింది. కేసీఆర్ ఫామ్ హౌస్ లో ఉండగా..బంజారాహిల్స్ లోని నందినగర్ లో ఆయన నివాసంలో అధికారులు నోటీసులు అందించారు. జనవరి 30న మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు హాజరుకావాలని తెలిపారు. అయితే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో విచారణకు హాజరుకాలేనని సిట్ అధికారులకు కేసీఆర్ లేఖ రాశారు. ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ లోనే విచారించాలని అధికారులకు సూచించారు. అలాగే భవిష్యత్ లోనే ఎలాంటి నోటీసులైనా..ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ అడ్రస్ కే పంపాలని విన్నవించారు. అయితే కేసీఆర్ వినతిపై న్యాయనిపుణులతో చర్చించిన సిట్ ఫామ్ హౌస్ లోనే విచారించాలన్న అభ్యర్థనను తిరస్కరించింది. అలాగే ఫిబ్రవరి 1న మధ్యాహ్నం 3గంటలకు బంజారాహిల్స్ నందినగర్లోని కేసీఆర్ నివాసంలో విచారిస్తామని నోటీసు జారీ చేసింది. శుక్రవారం మున్సిపల్ ఎన్నికల కారణంగా విచారణను వాయిదా వేయాలని కోరారు. మరో రోజు విచారణకు పిలిస్తే తప్పకుండా హాజరవుతానని, విచారణ కోసం వేరే తేదీ నిర్ణయించాలని సిట్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. కేసీఆర్‌ను ఎక్కడ విచారించాలనే దానిపై సిట్ అధికారులు ఈ రోజు సమావేశం నిర్వహించి, న్యాయ నిపుణులతో చర్చించారు. ఈ నేపథ్యంలోనే కేసీఆర్‌ను ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కాకుండా హైదరాబాద్‌లోనే విచారించాలని నిర్ణయించారు.

# బంగారం ధరల్లోఒడిదుడుకులు




న్యూఢిల్లీ: ప్రస్తుతం ఎక్కడ చూసినా బంగారం, వెండి ధరలపై చర్చ సాగుతోంది. అనూహ్యంగా అడ్డూఅదుపుల లేకుండా పెరుగుతున్న ధరలు ఎందాక పోతాయా అన్న ఆందోళన కనిపిస్తోంది. సామాన్యుల నుంచి బడా ఇన్వెస్టర్లు, వ్యవస్థాగత మదుపర్ల వరకూ అన్ని వర్గాల వారినీ పసిడి ధరల పరుగు ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఏ రోజు ధర ఎంత పెరుగుతుందో? ఎంత తగ్గుతుందో? అసలు పసిడిపై పెట్టుబడికి ఇది సరైన సమయమో కాదో తెలియక సామాన్యుల తలకిందులవుతున్నారు. అయితే, చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా గురువారం బంగారం మార్కెట్ విలువ తీవ్ర హెచ్చుతగ్గులకు లోనైంది. అంతర్జాతీయ అనిశ్చితులతో గత కొన్ని రోజులుగా అసాధారణంగా పెరుగుతున్న బంగారం ధర.. గురువారం రాత్రి అనూహ్యంగా ఒడుదొడులకు లోనై,గంటల వ్యవధిలో దారుణంగా ఊగిసలాడింది. కేవలం

ఒక ట్రేడింగ్ సెషన్‌లోనే పసిడి మార్కెట్ విలువ ఏకంగా 5.5 ట్రిలియన్ డాలర్ల హెచ్చుతగ్గులకు గురైందంటే.. ప్రపంచ కమొడిటీ మార్కెట్ల పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు..! ఒక్క రోజులో బంగారం మార్కెట్ విలువ ఈ స్థాయిలో మార్పులు రావడం చరిత్రలో ఇదే తొలిసారి. ని స్టాక్ మార్కెట్ వ్యవహారాల కామెంటరీ వేదిక 'ది కొబెసీ లెటర్' నెట్టింట పెట్టిన పోస్టు వైరల్‌గా మారింది. ది కొబెసీ లెటర్' చేసిన ట్వీట్ ప్రకారం, గురువారం ఉదయం అమెరికా కాలమానం ప్రకారం 9.30 గంటల నుంచి 10.25 గంటల మధ్య బంగారం మార్కెట్ విలువ ఒక్కసారిగా 3.2 ట్రిలియన్ డాలర్ల మేర పడిపోయింది. ఆ తరువాత క్రమంగా కోలుకుని మార్కెట్స్ క్లోజ్ అయ్యే సమయానికి కనిష్ఠ స్థితి నుంచి 2.3 ట్రిలియన్ డాలర్ల మేర ఎగబాకింది. అంటే.. ఒక్క సెషన్‌లోనే బంగారం మార్కెట్ క్యాపిటలైజేషన్ హెచ్చుతగ్గుల విలువ 5.5 ట్రిలియన్ డాలర్లను చేరింది. బంగారానికి ఉన్న వాస్తవ డిమాండ్‌కు మించి ధరల్లో ప్రస్తుతం హెచ్చుతగ్గులు నమోదవుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. భౌగోళిక అనిశ్చితులు, డాలర్ బలహీనత, అమెరికా వడ్డీ రేట్లపై అనిశ్చితి వంటి వాటితో పాటు ఇతర కీలక అంశాలు ధరలను ప్రభావితం చేస్తున్నాయని అంటున్నారు. ముఖ్యంగా వ్యవస్థాగత మదుపర్లు కమోడిటీ మార్కెట్స్‌పై దృష్టిపెట్టడం, ఆల్గోరిథమ్-ఆధారిత ట్రేడింగ్ పెరగడం, బంగారం హెచ్చుతగ్గుల ఆధారంగా డెరివేటివ్ మార్కెట్స్‌లో కూడా ట్రేడింగ్ అధికమవడంతో పసిడి ధరలు అంచనాలకు మించి హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయి.

పసిడితో పాటు వెండి, ఎ÷-లాటినమ్, పెలాడియం వంటి విలువైన లోహాలన్నీ ఇదే స్థాయిలో ఒడిదుడుకులకు లోనుకావడం కమోడిటీ మార్కెట్స్‌లో ఒత్తిడికి సూచిక అని విశ్లేషకులు కామెంట్

చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా బంగారం ధరలకు ఈ ఏడాది బ్రేకులు ఉండకపోవచ్చని ప్రముఖ కన్‌స్టలెన్సీ సంస్థ గోల్డ్‌మన్ శాక్స్ అంచనా వేస్తోంది. అంతర్జాతీయ మార్కెట్స్‌లో ఔన్స్ మేలిమి బంగారం ధర 6 వేల డాలర్ల మార్కు దాటొచ్చనేది మెజారిటీ మార్కెట్ విశ్లేషకుల అంచనా. భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు, వాణిజ్యయుద్ధాల నేపథ్యంలో కరెన్సీ స్థిరత్వంపై

ఆందోళనలు, ద్రవ్యోల్బణ భయాలు, వడ్డీరేట్లపై అస్పష్టత వంటి అనేక కారణాలతో ఈ మధ్య మదుపర్లు బంగారం, వెండి లోహాల్లో పెట్టుబడులను సురక్షిత సాధనంగా భావించారు. దీంతో వీటి ధరలకు రెక్కలొచ్చాయి. అయితే, గరిష్ఠాల వద్ద సంస్థాగత మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో గురువారం వీటి విలువ ఒక్కసారిగా తగ్గింది. దీనికితోడు కంప్యూటర్ ఆధారిత ఆటోమేటిక్ అల్గారిథమ్ ట్రేడింగ్ కూడా ధరల కదలికలను తీవ్రంగా ప్రభావితం చేసిందని మార్కెట్ అనలిస్టులు చెబుతున్నారు. నేటి రోజుల్లో బంగారం ట్రేడింగ్ అనేది భౌతిక బంగారం డిమాండ్ మీద మాత్రమే ఆధారపడట్లేదని, ఈటీఎఫ్‌లే మార్కెట్‌ను ఎక్కువగా ప్రభావితం చేస్తున్నాయని పేర్కొంటున్నారు.

# జనసంద్రమైన మేడారం



ములుగు: మేడారం మహా జాతరలో సమ్మక్క, సారలమ్మలు గద్దెలనెక్కారు. ఈ నేపథ్యంలో ఆ వన దేవతలను దర్శించుకునేందుకు భక్తులు శుక్రవారం పోటెత్తారు. దీంతో భక్తులను కంట్రోలు చేయడం ఒకానొక దశలో తీవ్రంగా పరిణమించింది. ఇప్పటికే పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఈ జాతరకు హాజరై.. వన దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈనె 28న ప్రారంభమైన ఈ జాతర.. 31న ముగియనుంది. ఇంకో వైపు జాతరలో జరుగుతున్న పలు ప్రాంతాల్లో గురువారం రాత్రి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో భక్తులు తీవ్ర అసహనానికి లోనయ్యారు. అదే సమయంలో మంత్రి అడ్లూరి లక్షణ్ కుమార్ కూడా అక్కడే ఉన్నారు. ఆయన కారు అద్దాలతో పాటు స్థానిక షాపులను భక్తులు ధ్వంసం చేశారు. అలాగే భక్తుల రద్దీని నియంత్రించడంలో పోలీసులు నిర్లక్ష్యం వహించారని.. వారంతా వీవీఐపీలు, పోలీస్ కుటుంబాల సేవల్లో అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారంటూ విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో జాతరకు వచ్చిన భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ౖ÷శిడారం ఉత్సవాల్లో భాగంగా బుధవారం.. సారలమ్మ, గురువారం.. సమ్మక్కలు గద్దెపైకి చేరుకున్నారు. దీంతో మేడారం జాతరలో కీలక ఘట్టం ఆవిష్కృతమై నట్లయింది. గురువారం అర్ధరాత్రి నుంచి వనదేవతలకు భక్తులు మొక్కులు చెల్లించుకుంటున్నారు. గురువారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, జువెల్ ఓరమ్ మేడారం విచ్చేసి.. గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ జాతరకు వీఐపీలు, వీవీఐపీలు భారీగా తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో ఐజీ చంద్రశేఖర్ రెడ్డి సారథ్యంలో 25 మంది ఐపీఎస్‌లు అక్కడి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి జరుపుకునే ఈ జాతరకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి కోట్లాది మంది మేడారం తరలివస్తున్నారు.

# హార్వర్డ్ వర్సిటీలో సిఎం రేవంత్ శిక్షణ వారం రోజుల సర్టిఫికెట్ కోర్సు పూర్తి




హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికాలో ప్రతిష్ఠాత్మక హార్వర్డ్ యూనివర్సిటీలోని కెన్నెడీ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌లోఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. లీడర్ షిప్ అనే కోర్సును పూర్తిచేసి సంబంధిత ధ్రువీకరణ పత్రాన్ని పొందారు. జనవరి 25న ఈ కోర్సు ప్రారంభమవగా జనవరి 30 వరకు అంటే వారం రోజుల పాటు నిర్వహించారు. ఈ కోర్సులో సీఎం రేవంత్‌తో పాటు 62 మంది కోహోర్ట్ విద్యార్థులు కూడా పాల్గొన్నారు. దాదాపు 20కి పైగా దేశాల నుంచి ప్రతినిధులు ఇందులో భాగస్వాములయ్యారు. అమెరికాలోని కేంబ్రిడ్జ్‌లో మైనస్ 24 డిగ్రీల తీవ్ర చలిలోనూ రేవంత్ రెడ్డి ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు తరగతులకు హాజరయ్యారు. కేస్ స్టడీలు, గ్రూప్ డిస్కషన్లు, కన్సల్టేటివ్ వర్క్‌లతో కూడిన ఇంటెన్సివ్ ప్రోగ్రామ్‌లో భాగంగా అధికారం, నాయకత్వం, సంఘర్షణలు, అనిశ్చితి వంటి అంశాలపై శిక్షణ పొందారు. ప్రోగ్రామ్ ముగిసిన సందర్భంగా హార్వర్డ్ అధ్యాపకులు రేవంత్ రెడ్డితో పాటు మిగిలిన 62 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అయితే భారతదేశ చరిత్రలో అధికారంలో ఉండగానే హార్వర్డ్ నుంచి ఈ రకమైన సర్టిఫికెట్ పొందిన తొలి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి రికార్డ్ సృష్టించారు.

# ప్రశంసలు కాదు..పనిపై శ్రద్ధ పెట్టండి

అమరావతి: తనకు చప్పట్లు, పొగడ్తలు అవసరం లేదని, క్షేత్రస్థాయిలో నిజమైన పని మాత్రమే కావాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తేల్చి చెప్పారు. ఉన్నత స్థాయి అధికారుల నుంచి ఫీల్డ్ అసిస్టెంట్ వరకు ప్రతి ఒక్కరు పూర్తి నిబద్ధతతో పని చేయాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు. ఈ మేరకు ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.. ఉత్తరాంధ్ర పంచాయతీరాజ్ అధికారుల సమావేశంలో పాల్గొన్న ఆయన.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఘాటు వ్యాఖ్యలు చేశారు. అధికారులకు స్పష్టమైన సందేశం ఇచ్చారు. ఉపాధి హామీ పథకం, జల్ జీవన్ మిషన్ వంటి కీలక పథకాల అమలులో నిర్లక్ష్యం, నిధుల దుర్వినియోగం జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిర్దేశిత లక్ష్యాలను చేరుకోలేకపోయినా, పనిలో అలసత్వం చూపించినా ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. సోషల్ ఆడిట్ పక్రియను కూడా మొక్కుబడిగా కాకుండా పక్కాగా నిర్వహించాలని సూచించారు. అభివృద్ధి ఫలాలు క్షేత్రస్థాయిలో ఉన్న ప్రతి ఒక్కరికీ చేరాల్సిందేనని, అలా జరగకపోతే అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు.. ఇక, తన వైపు నుంచి ఎలాంటి రాజకీయ ఒత్తిడులు, సిఫార్సులు ఉండవని పవన్ కల్యాణ్ స్పష్టంగా చెప్పారు. ప్రతి అధికారి నిబంధనల ప్రకారమే పని చేయాలన్నారు. గత ప్రభుత్వంలో పని చేసిన కొంతమంది అధికారులు ఇప్పటికీ పాత నాయకులతో సంబంధాలు కొనసాగిస్తూ ప్రభుత్వ విధానాల అమలులో నిర్లక్ష్యం వహిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇలాంటి వ్యవహారాలను ఇకపై సహించబోమని హెచ్చరించారు. ఎలాంటి రాజకీయ ప్రలోభాలకు తావులేకుండా నిబంధనల మేరకు మాత్రమే నిర్ణయాలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పనిలో అలసత్వాన్ని అస్సలు సహించబోమని మరోసారి స్పష్టం చేశారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న పదోన్నతులను ఎలాంటి ఒత్తిళ్లు లేకుండా పూర్తి చేశామని పవన్ కల్యాణ్ తెలిపారు. ఒకేసారి దాదాపు 10 వేల మందికి ప్రమోషన్లు కల్పించడం ద్వారా ప్రభుత్వ చిత్తశుద్ధిని చాటుకున్నామన్నారు. అధికారులు పొందిన ఈ సంతోషం ప్రజల్లోనూ కనిపించాలన్నారు. ఉమ్మడి కడప జిల్లాలో ఎంపీడీవోపై దాడి ఘటన చోటుచేసుకున్నప్పుడు స్వయంగా అక్కడికి వెళ్లి భరోసా ఇచ్చామని గుర్తు చేశారు. అధికారులు కష్టాల్లో ఉంటే ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం కష్టపడుతోందని పవన్ కల్యాణ్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పెద్దల మద్దతు కూడగట్టి నిధులు సాధిస్తున్నామని చెప్పారు. ఆ కష్టానికి సార్ధకత చేకూరేలా అధికారులు సమర్థంగా పని చేయాలని కోరారు. ప్రజల సంక్షేమం, సంతోషమే లక్ష్యంగా పని చేయాలని, కూటమి ప్రభుత్వ సంకల్పానికి అధికారులు పూర్తి స్థాయిలో తోడుగా నిలవాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

# ఐపిఎస్ అధికారిపై ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలు

హైదరాబాద్: తెలంగాణ ఐపీఎస్ అధికారుల సంఘానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బేషరతుగా క్షమాపణలు చెప్పారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'ఎవరినీ ఉద్దేశ్యపూర్వకంగా అన్న మాటలు కాదు.. మనోభావాలు దెబ్బతింటే క్షమాపణలు చెబుతున్నాను. సీఎం రేవంత్ రెడ్డి ప్రోత్బలంతో నాపై, నా కుటుంబం పై రాజకీయ కక్షకు తెగబడ్డారు. పోలీసులు, అధికారులు అంటే నాకు ఎంతో గౌరవం ఉంది. కానీ కొందరు.. మేము సమ్మక్క జాతరకు వెళ్తున్న క్రమంలో అడ్డుకొని, తీవ్ర ఒత్తిడికి గురి చేశారు. ఆ ఫ్రస్టేషన్, ఒత్తిడిలో తెలియకుండా నోరు జారాను. అంతే తప్ప ఉద్దేశ్య పూర్వకంగా అన్న మాటలు కావు. నా మాటలతో ఎవరివైనా మనోభావాలు దెబ్బతింటే వారికి నా క్షమాపణలు తెలియజేస్తున్నాను. ఈ విషయంలో కొందరు పనిగట్టుకొని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ వివాదాన్ని ఇంతటితో ముగించాలని అందరిని వేడుకుంటున్నాను.' అని అభ్యర్థిస్తూ కౌశిక్ రెడ్డి వీడియో విడుదల చేశారు. గురువారం నాడు వీణవంకలోని స్థానిక సమ్మక్క సారలమ్మ జాతరకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కుటుంబ సమేతంగా వెళ్లారు. ఆ సమయంలో పోలీసులకు, కౌశిక్ రెడ్డికి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. సహనం కోల్పోయిన కౌశిక్ రెడ్డి.. ఐపీఎస్ అధికారిని మతం పేరుతో దూషించారు.

# ఇన్నాళ్లూ తిరుమల లడ్డూపై దుమ్మెత్తి పోసారు

**అమరావతి:** తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై సిట్ నివేదిక వెలువడిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ మౌనం పాటించడంపై వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు. సిట్ రిపోర్టు వచ్చాక ఇంతవరకు పెద్ద పెద్ద మాటలు మాట్లాడిన నేతలు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. పవిత్రమైన తిరుమల లడ్డూ ప్రసాదంపై విషం చిమ్మిన నీచులు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ అంటూ అంబటి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పవన్ కళ్యాణ్ చంద్రబాబుకు పూర్తిగా చెంచాగా మారిపోయారని, సొంత పార్టీ నడుపుతున్నానన్న సంగతే మర్చిపోయారని ఎద్దేవా చేశారు. వెంకటేశ్వర స్వామి ప్రతిష్టకు భంగం కలిగేలా వీరిద్దరూ వ్యవహరించారని ఆరోపించారు.లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందంటూ అనుచిత వ్యాఖ్యలు చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీశారని అన్నారు. అయోధ్యకు పంపిన లడ్డూలో కూడా జంతువుల కొవ్వు ఉందంటూ పవన్ కళ్యాణ్ తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. ఇలాంటి విష ప్రచారం చేయడం ధర్మమా అని ప్రశ్నించారు అంబటి.. అసలు శాంపిల్స్ తీసిన ట్యాంకర్లు కూటమి ప్రభుత్వ హయాంలోనే వచ్చాయని, చంద్రబాబు సీఎం అయిన నెల రోజుల తర్వాత వచ్చిన ట్యాంకర్లలోనే శాంపిల్స్ తీసినట్లు ల్యాబ్ రిపోర్టులు స్పష్టంగా చెబుతున్నాయని అంబటి తెలిపారు. వాటిల్లో జంతువుల కొవ్వు కలవలేదని నివేదికలు తేల్చినా, వైసీపీపై నిందలు వేయడానికి ప్రయత్నించారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో వాస్తవాలేంటో సీబీఐ తేల్చిందని, అయినప్పటికీ తప్పుడు ప్రచారాలు ఆపడం లేదని మండిపడ్డారు. హర్ష్ డెయిరీ పేరుతో బోలేబాబా ఎంటరైనది కూడా చంద్రబాబు హయాంలోనేనని గుర్తు చేశారు. వైవీ సుబ్బారెడ్డి తప్పు చేసి ఉంటే ఆయన పేరు ఛార్జిషీట్‌లో ఎందుకు లేదని ప్రశ్నించారు అంబటి.. చంద్రబాబుకు ఇప్పటికీ బుద్ధి రాలేదని, లడ్డూకి పంగనామాలు పెట్టి మార్ఫింగ్ ఫోటోలు సృష్టించారని ఆరోపించారు. టీటీడీ ఛైర్మన్ కొండ మీద కూర్చుని పచ్చి అబద్ధాలు ఆడుతున్నారని, కొందరు అధికారులు కూడా దైవం దగ్గర అపచారానికి పాల్పడుతున్నారని తీవ్రంగా విమర్శించారు. శ్యామలరావు, వెంకన్న చౌదరి లాంటి వారికి తగిన గుణపాఠం చెప్పే సమయం దగ్గర్లోనే ఉందని హెచ్చరించారు. చంద్రబాబు మోజేతి నీళ్లు తాగుతూ ఇష్టానుసారం వ్యవహరించే వారిని వదిలిపెట్టేదే లేదని అన్నారు. లడ్డూ వ్యవహారంలో ప్రజలకు వాస్తవాలు తెలిసిపోయాయని, సిట్ రిపోర్టు వచ్చిన తర్వాత చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. వాళ్ల నోర్లు ఎందుకు మూత పడ్డాయో చెప్పాలని డిమాండ్ చేశారు. పవన్ కళ్యాణ్ నిజమైన రాజకీయ నాయకుడిగా మారితేనే మంచిదని హితవు పలికారు మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత అంబటి రాంబాబు..

ఉత్తేజిత దినపత్రిక



# వికసిత్ భారత్ ... వి బి జి రామ్ జి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్నికి వి బిజి రామ్ జీ పేరును తొలగించి,

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు జనవరి 30 శుక్రవారం**



మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్నికి యధావిధిగా మహాత్మా గాంధీ పేరును కొనసాగించాలనీ గాంధీ వర్ధంతి రోజున సామూహిక నిరాహార దీక్షలు:CPI,BKMU,NFIWవికసిథ్ భారత్ .. విబిజి రామ్ జి పథకాన్ని రద్దు చేసి, యధావిధిగా ఈ పథకాన్నికి మహాత్మా గాంధీ పేరునే కొనసాగించాలని సిపిఐ,వ్యవసాయ కార్మిక సంఘం,ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర సమితుల పిలుపుమేరకు ఎమ్మిగనూరు పట్టణంలో శుక్రవారం రోజున మహాత్మా గాంధీ 78,వ వర్ధంతి సందర్భంగా వైయస్సార్ సర్కిల్ నందు గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి సామూహిక నిరాహార దీక్షలు చేపడం జరిగిందని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యవర్గ సభ్యులు జి రంగన్న, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన్న గౌడ్, ఏపీ.వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా (బికేయంయు) ఉపాధ్యక్షుడు సోమేశ్వర్ రెడ్డి, ఏపీ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) పట్టణ కార్యదర్శి ఈరమ్మ తెలిపారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత పేదలకు సంజీవని లాగా ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని రద్దుచేసి, వికసిథ్ భారత్ వీరామ్ జి పేరు తో కొత్త పథకాన్ని ప్రవేశపెట్టి గ్రామీణ పేదల కడుపు కొడుతుందని దీన్ని వెంటనే ఉపసంబరించుకుని, గతంలో ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని వారు చేయాలని డిమాండ్ చేశారు.

అదే విధంగా ఉపాధి హామీ పథకంలో ప్రతి పేదవానికి 200 రోజులు పని దినాలు కల్పించి, కార్మికునికి ఒక రోజు వేతనం 800 ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంతకుముందు కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు,రాష్ట్ర ప్రభుత్వాలు 10 శాతం నిధులు విధంగా ఈ పథకాన్ని కొనసాగించడం జరిగిందని వారు తెలిపారు.అదే విధంగా జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని నీరుగార్చి పేదలకు దక్కకుండా చేసే ప్రయత్నం విరమించుకోవాలని లేని పక్షంలో గ్రామీణ ప్రాంత ప్రజలలో పెద్ద ఎత్తున తిరుగుబాటు వస్తున్నదని వారు హెచ్చరించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు వలసలు పోకుండా చూసుకునే బాధ్యత ప్రభుత్వాలు తీసుకోవాలని కోరారు అదేవిధంగా, ఉపాధి హామీ పథకంలో 200 రోజులు పని దినాలు ఉండగా,ఇప్పుడు తీసుకువచ్చిన కొత్త చట్టంలో అవసరమైన వారికి పని కల్పించాలని మార్పు చేయడం పేదలను మోసం చేయడమే అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి సమీవుల్లా, ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి కే తిమ్మ గురుడు, సిపిఐ నాయకులు కాజా, మల్లికార్జున గౌడ్,నరసింహులు,సామూహిక దీక్షలో కూర్చున్నవారుసిపిఐ గోనెగండ్ల మండల కార్యదర్శి కే శ్రీరాములు, నందవరం సిపిఐ మండల కార్యదర్శి జే.గిడ్డయ్య, నందవరం మండల సహాయ కార్యదర్శి రమేష్,సిపిఐ నాయకులు ఇస్మాయిల్, బొబ్బిలి,సుధాకర్,రంగన్న, ఉరుకుంద గౌడ్, ఓంకార్, విజయేంద్ర,మహిళా సమాఖ్య కార్యకర్తలు లక్ష్మి,భాగ్యమ్మ, ఈరమ్మ,రేణుక తదితరులు కూర్చున్నారు.

## వీరశైవుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి

**ఎమ్మెల్యే శ్యాంబాబుకు వినతి పత్రాన్ని అందజేసిన వీరశైవులు.**

**పత్తికొండ/తుగ్గలి:ఉత్తేజిత న్యూస్:**



రాష్ట్రంలోని గల వీరశైవ లింగాయత్ అందరిని ఒకే కేంద్ర ఓబిసి జాబితాలో చేర్చాలని వీరశైవ లింగాయత్ సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు బాడదా కౌశిక్, వీరశైవ లింగాయత్ పెద్దలు దండి మల్లికార్జున,పరిపూర్ణ గౌడ లు పత్తికొండ శాసనసభ్యులు కేఈ శాంబాబుకు వినతి పత్రాన్ని అందజేశారు.శనివారం రోజున నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండలోని స్థానిక టిడిపి కార్యాలయం నందు వీరశైవ లింగాయతులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించి వీరశైవ లింగాయత్ ల ఆరాధ్య దైవమైన బసవేశ్వరుని ఫోటోను ఎమ్మెల్యేకు అందజేసి,రాష్ట్రంలో వీరశైవ లింగాయత్ లో ఎదుర్కొంటున్న సమస్యలను వారు ఎమ్మెల్యేకు వివరించారు.రాష్ట్రంలోని వీరశైవ లింగాయత్ అందరూ ఆర్థికంగా, రాజకీయంగా ఎదగడానికి ప్రభుత్వం కృషి చేసి,వీరశైవ లింగాయత్ ఒకే ఓ బీసీ జాబితాలో చేర్చాలని వారు ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వీరశైవ లింగాయత్ లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని ఎమ్మెల్యే వారికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వీరేశైవులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కు 5000 విరాళం ఇచ్చిన MRPS గిడ్డయ్య మాదిగ



మంత్రాలయం మండలం మాలపల్లి గ్రామంలో ఏర్పాటు చేస్తున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి నూతన విగ్రహ ప్రతిష్ఠ ఏర్పాట్లు కు గాను ఆ గ్రామ కమిటీ యూత్ అడిగిన వెంటనే ఎమ్మిగనూరు మండలం వీ౹ూా అధ్యక్షులు కడిమెట్ల గిడ్డయ్య మాదిగ ?5000 రూపాయలు ను విరాళంగా ఇచ్చారు .. అంబేద్కర్ భావజాలం , మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో నడచే వారికి తోడ్పాటు ఇవ్వడం సంతోషంగా ఉందని గిడ్డయ్య తెలిపారు .. ఈ విషయంలో MRPS నాయకుడు కడిమెట్ల గిడ్డయ్య మాదిగ కు మాలపల్లి అంబేద్కర్ యూత్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు

# బిజెపి పట్టణ అధ్యక్షులను మార్చే అధికారం జిల్లా అధ్యక్షులకు లేదు.

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూర్ జనవరి 30 శుక్రవారం పట్టణ అధ్యక్షుడు కౌన్సిలర్ దయాసాగర్ కాదు..ఎమ్మిగనూరు మండల అధ్యక్షులు కురువ బడే సాబ్ కాదు. ఎమ్మిగనూరు బిజెపి అసెంబ్లీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు కోరిశెట్టి జట్టప్ప మరియు పార్లపల్లి వెంకటేష్ లు మరియు తొగట నరసింహులు మరియు జగ్గాపురం చిన్న ఈరన్న ఆధ్వర్యంలో ఈరోజు పత్రిక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.బిజెపి పార్టీలో క్రియాశీల కార్యకర్తల చేత భూత అధ్యక్షుల చేత గ్రామస్థాయి నుంచి మండల స్థాయి నుంచి ఎన్నుకోబడినటువంటి వ్యక్తులకే పార్టీ బాధ్యతలు ఉంటాయి. దురదృష్టవశాత్తు జిల్లా బిజెపి అధ్యక్షుడుగా ఉన్నటువంటి అకమ్మ తోట రామకృష్ణ ఈ మధ్యకాలంలో ఇచ్చినటువంటి ప్రకటనకి వివరణగా మేము సమావేశం పెడుతున్నాం.జిల్లా అధ్యక్షుడిగా రామకృష్ణ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు జిల్లాలో పాల్పడుతున్నాడు.అందులో భాగంగా ఎమ్మిగనూర్ అసెంబ్లీలో కొందరికి పార్టీ పదవులని అమ్ముకుంటున్నాడు.ప్రశ్నిస్తున్న గ్రామస్థాయి మండల స్థాయి కార్యకర్తలను నాయకులను అణచివేసి ప్రయత్నం చేస్తున్నాడు. బిజెపి క్రమశిక్షణ కలిగిన పార్టీ .. ప్రతి కార్యకర్త నాయకుడు సిద్ధాంతానికి లోబడి నడుచుకుంటాడు. పార్టీ ఆలోచనలను తూచా తప్పకుండా పాటిస్తాడు ప్రజలలోకి పార్టీ పరువు మరింత పెంచేలా ప్రయత్నం చేస్తాడు.కానీ జిల్లా అధ్యక్షుడుగా ఉన్న రామకృష్ణ పార్టీ సిద్ధాంతానికి వ్యతిరేకంగా ఇక్కడ గ్రూపులు కట్టి పార్టీ నష్టం జరిగే విధంగా ప్రవర్తిస్తున్నాడు. ఈ విషయాన్ని మేము పార్టీ అధినేతకు మా రాష్ట్ర అధ్యక్షుడికి మిగిలిన పెద్దలకు కూడా తెలియజేశాం.మేం పార్టీ సిద్ధాంతాలకు లోబడి ప్రజాస్వామ్య భద్రంగా కార్యకర్తల నుంచి బూతు స్థాయి నాయకుల నుంచి ఎన్నుకోబడ్డాం. మమ్మల్ని తొలగించే హక్కు అధికారం జిల్లా అధ్యక్షుడికి లేదు.జిల్లా అధ్యక్షుడి హోదా అడ్డం పెట్టుకుని రామకృష్ణ ఎన్నో అవినీతి కార్యక్రమాల జిల్లాలో చేస్తున్నాడు. ఈ విషయం ఇప్పటికే రాష్ట్ర నాయకత్వం దృష్టిలో ఉంది. కర్నూలు జిల్లాలోని 32 మండలాల్లో ఉన్న బిజెపి నాయకులకు కార్యకర్తలకు విజ్ఞప్తి చేస్తున్నాం. క్రమశిక్షణతో ఉండి పార్టీని కాపాడుకుందాం. పార్టీని సమూలంగా నాశనం చేసే ప్రయత్నం చేస్తున్న జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ ఆటలను సాగనివ్వం. రామకృష్ణ చేస్తున్న పార్టీ వ్యతిరేక కార్యక్రమాల గురించి రాష్ట్ర పార్టీకి ఫిర్యాదు చేశాం. విజయవాడ పోయి మా అధినాయకత్వానికి మరింత వివరంగా చెబుతాం. జిల్లాలో నాయకులు కార్యకర్తలు భయపడాల్సింది ఏమీ లేదు.ఈ సందర్భంగా ఎమ్మిగనూరు పట్టణ ఎమ్మిగనూరు రూరల్ బూత్ అధ్యక్షులు మండల అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు మహిళా కార్యకర్తలు భాగ్యమ్మ, అయ్యమ్మ ,పార్టీ ఉపాధ్యక్షులు ఈరన్న గౌడ్ ,వెంకటశర్మ ,సీనియర్ నాయకులు ఘనప వీరేష్,ఆడిమి నరేంద్ర, ప్రధాన కార్యదర్శి చేనేత శివ ,ప్రకాష్ రావు ,ఓబిసి పట్టణ అధ్యక్షులు బండా రవికుమార్ ,సంజీవులు, కనికే నాగరాజు, వీరేంద్ర ఎమ్మిగనూరు మండల కార్యకర్తలు ప్రధాన కార్యదర్శి విజయ మోహన్, ఏనుగు బాల తిప్పయ్య ,దావీదు ,శాంతి రాజు గౌడ్ ,కురువ నరసింహులు ,బి నరసింహులు, జయరాముడు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి 5000.వేలు అందజేత

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు జనవరి 30 శుక్రవారం కౌతాళం మండలం, గుడి కంబాళి గ్రామంలో నిర్మించ తలపెట్టిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి ఎమ్మిగనూరు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటి తరఫున కమిటి కన్వీనర్ యస్.దేవసహాయం, కో- ఆర్డినేటర్స్ కదిరికోట ఆదెన్న, జి. ఆనంద్ చైతన్య మాదిగలు శుక్రవారం గుడికంబాళి గ్రామ అంబేద్కర్ విగ్రహ కమిటి సభ్యులకు రూ.5 వేలు అందజేశారు.2026 ఫిబ్రవరి 8న జరుగు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి పార్టీలకతీతంగా దళిత,గిరిజనులు పెద్ద ఎత్తున తరలి రావాలని కమిటి సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆరెకంటి భాస్కర్, సుమాల అంతోని, గుడి కంబాళి అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు ముదకప్ప, అంప య్య,విజయ్ కుమార్,రవి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన కు ప్రత్యేక కృషి

**బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం**

**జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి పి. విజయ**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**







ఎమ్మిగనూరు, జనవరి 30: శుక్రవారం జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన కు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి పి. విజయ పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బాల్య వివాహ ముక్త భారత్ నవంబర్ 27 నుండి మార్చి 8వ తేదీ వరకు నిర్వర్తిస్తున్న వంద రోజుల ప్రణాళికలో లో భాగంగా డివిజన్ స్థాయిలో శుక్రవారం ఎమ్మిగనూరు మండలం గుడికల్ గ్రామంలోని రైతు భరోసా కేంద్రం లో ఎమ్మిగనూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో బాల్య వివాహ నిర్మూలనపై రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి పి విజయ మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం అని తెలిపారు.. బాల్య వివాహాలు జరిపితే, అమ్మాయిని తీసుకువెళ్లి, బాల సదనం లో ఉంచి, 18 ఏళ్లు నిండిన తర్వాతనే తల్లిదండ్రులకు అప్పగించడం జరుగుతుందన్నారు. బాల్య వివాహాలు చేస్తే పెళ్ళి చేసిన తల్లిదండ్రులకే కాదు, పెళ్ళిచూపులకు తీసుకువచ్చిన మధ్యవర్తితో మొదలుకుని పెళ్ళి చేసిన పురోహితుడు, ఫంక్షన్ హాల్ ఓనర్, పెళ్లి కార్డులు ముద్రించిన ప్రచురణకర్త , పెళ్లికి వచ్చిన అతిథులు అందరూ కూడా చట్టప్రకారం శిక్షకు అర్హులే అని తెలిపారూ. మండల స్థాయిలో తహసీల్దార్ బాల్య వివాహాల నిరోధక అధికారి గా వ్యవహరిస్తారని, గ్రామస్థాయిలో ఉన్న బాల్య వివాహ నిషేధ అధికారులు పంచాయతీ సెక్రెటరీ, విఆర్ఓ మహిళ పోలీసులు కచ్చితంగా +.ూ.31 ప్రకారము తమ విధులను నిర్వర్తించాలన్నారు.. గ్రామస్థాయిలో బాలబాలికల తల్లిదండ్రులు చదివించుకోలేని స్థితిలో ఉన్న బాలలకు విద్యా, వసతి, పునరావాసము కల్పించడానికి జిల్లా స్థాయిలో రెండు బాలసదనాలు ఉన్నాయని, ఇలాంటి వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.డి.ఎస్.పి భార్గవి మాట్లాడుతూ చిన్న వయసులో బాల్య వివాహాలు చేయడము వల్ల బాలికల బంగారు భవిష్యత్తుకు ఆటంకం ఏర్పడుతుందన్నారు. . ముఖ్యంగా బాల్య వివాహాలు చేయడానికి తల్లిదండ్రులు ప్రయత్నాలు మొదలుపెట్టే క్రమంలోనే ముందుగానే సమాచారం ఇవ్వడం వల్ల వెంటనే తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి బాల్య వివాహాలు వారు చేయకుండా నిలుపుదల చేయవచ్చని తెలిపారు.. ఈ సమాచారం ముందుగా తెలపడం వల్ల బాలికలను రక్షించడానికి ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ బాల్య వివాహం వల్ల వచ్చే అనర్థాల, ఇబ్బందులు, ఆ బాలికలు ఎదుర్కొనే శారీరక మరియు మానసిక ఇబ్బందుల గురించి వివరించారు.. చిన్న వయసులో బాల్యవివాహాలు చేస్తే లక్ష రూపాయలు జరిమాలతో పాటు రెండు సంవత్సరాల పాటు జైలు శిక్ష ఉంటుందని , కావున అమ్మాయికి కచ్చితంగా 18 సంవత్సరాలు అబ్బాయికి 21 సంవత్సరాలు పూర్తి కావాలన్నారు. బాల్య వివాహాలను నివారించేందుకు . ఆర్ బి ఎస్ కె డిస్టిక్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలుచేయడము చాలా చట్ట విరుద్ధమని, తెలిపారు.

సమాజంలో ఆడ మగ అనే భేదం లేకుండా చూడాలన్నారు. అనంతరం మహిళా పోలీస్ సిఐ శ విజయలక్ష్మి మాట్లాడుతూ బాలికలు, మహిళలు గాని తమను తాము రక్షించుకోవాలంటే కచ్చితంగా తమ సెల్ ఫోన్ లో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. దీనివల్ల ప్రొటెక్షన్ ఏర్పడుతుందని తెలిపారు ముఖ్యంగా బాలికలు కష్టపడి బాగా చదివి ఉన్నతమైన స్థాయికి ఎదిగినప్పుడు తమ తల్లిదండ్రులతో పాటు సమాజంలో గాని దేశంలో గాని మంచిగా గుర్తింపు పొందడమే కాక ఒక ఆదర్శవంతంగా కూడా నిలబడతారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఆంజనేయులుఎమ్మార్వో ఎంపీడీవో, సిడిపిఓ నర్సరీ నిస్సా బేగం, డి సి పి యు శారద వైఎస్సి సిఏ మేరి స్వర్ణలత మరియు సూపర్వైజర్లు సురేఖ, గురు శేఖరమ్మ, భాగ్యలక్ష్మి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అవినీతిలో రామ.. రామ.. కృష్ణ.. కృష్ణ.!

**ఎమ్మిగనూరులో మధ్యాహ్న భోజన పథకం బియ్యం బ్లాక్ మార్కెట్‌కు తరలింపు అధికార టీడీపీ నేతల అండతో సాగుతున్న అక్రమాలు... పర్యవేక్షించాల్సిన అధికారులే రక్షకులా?**

**ఎమ్మిగనూరు:ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం పేరుతో ఘోరమైన అవినీతి, అక్రమాలు చోటు చేసుకున్నాయనే ఆరోపణలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. పేద విద్యార్థులకు రోజుకు ఒక్క పూటైనా భోజనం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కేటాయించిన బియ్యాన్ని అధికార పార్టీ నేతలు తమ వ్యక్తిగత ఆదాయ వనరుగా మార్చుకున్నారని విశ్వసనీయ వర్గాల సమాచారం.సమాచారం ప్రకారం, బాలికల పాఠశాలలో భోజనం వండే ఏజెన్సీ నిర్వహణ బాధ్యతలు చేపట్టిన వ్యక్తి అధికార టీడీపీకి చెందిన 33వ వార్డు మాజీ కౌన్సిలర్ రాజకీయ అండదండలతో అతడు దాదాపుగా 240కు పైగా బియ్యం బస్తాలు, సుమారు 140 క్వింటాళ్ల బియ్యాన్ని అక్రమంగా తరలించి అమ్ముకున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ బియ్యం అంతా పేద విద్యార్థుల నోట్లో పడాల్సినదే కావడం గమనార్హం.ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకంలో పారదర్శకత కోసం ప్రవేశపెట్టిన క్యూఆర్ కోడ్ ఆధారిత సరఫరా వ్యవస్థ ఉన్నప్పటికీ, బాలికల పాఠశాలకు సరఫరా అయినట్టు రికార్డుల్లో చూపించిన 200కి పైగా బియ్యం బస్తాలు భౌతికంగా కనిపించకుండా పోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది.కాగితాలపై బియ్యం వచ్చినట్టుగా చూపించి, వాస్తవంగా మాత్రం అవి బ్లాక్ మార్కెట్‌కు తరలించారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.ఈ మొత్తం వ్యవహారం ఎక్కడ బయటపడకుండా చేయడంలో ఎమ్మిగనూరు ఎంఈఓ గారి పాత్రపై కూడా తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి. పాఠశాలలకు సరఫరా అయ్యే బియ్యాన్ని పర్యవేక్షించాల్సిన బాధ్యత కలిగిన అధికారి, అక్రమాలు జరుగుతున్నా కళ్ళు మూసుకున్నారని, అధికార టీడీపీ నేతలకు అండగా నిలబడి వ్యవహారాన్ని కప్పిపుచ్చారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముడుపులకు లోబడి అక్రమాలకు సహకరించారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.అక్రమంగా తరలించిన ఈ మధ్యాహ్న భోజన బియ్యాన్ని ఎమ్మిగనూరు కోర్టు ప్రాంతంలో ఉన్న ఓ రేషన్ డీలర్ ద్వారా విక్రయించినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. ప్రభుత్వ బియ్యాన్ని రేషన్ దుకాణాల మార్గంలో అమ్ముతూ భారీగా సొమ్ము చేసుకున్నారని స్థానికంగా చర్చ జరుగుతోంది. ఈ వ్యవహారంలో మరెంతమంది పాత్రధారులు ఉన్నారన్నది దర్యాప్తు జరగాల్సిన అంశంగా మారింది.ఇది కేవలం ఒక పాఠశాలకు సంబంధించిన ఘటన మాత్రమేనా? లేక ఎమ్మిగనూరు పట్టణమంతటా మధ్యాహ్న భోజన పథకం పేరుతో సాగుతున్న వ్యవస్థాగత దోపిడీనా? అన్న అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. పేద పిల్లల భోజనాన్ని కూడా వదలని ఈ దోపిడీ వ్యవస్థ అధికారుల అండతోనే కొనసాగుతోందన్న భావన బలపడుతోంది.మొత్తంగా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఒకవైపు భూకబ్జాలు, మరోవైపు పోలీసులపై టీడీపీ నేతల ప్రవర్తనపై ఆరోపణలు, ఇంకోవైపు విద్యార్థుల పొట్టకూటిపై దాడి చేస్తూ మధ్యాహ్న భోజన బియ్యం అక్రమ విక్రయాలు, మరొకవైపు రైతులకు అందాల్సిన ఎరువులు, ప్రభుత్వ పథకాలు దారి మళ్లింపు జరుగుతున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని తాకట్టు పెట్టి, అధికార పార్టీ నేతల అక్రమాలకు రక్షణగా నిలుస్తోందన్న ఆరోపణలు తీవ్రమవుతున్నాయి. ఎమ్మిగనూరు చరిత్రలో పేద విద్యార్థుల భోజనాన్ని కూడా దోచుకున్న ప్రభుత్వంగా టీడీపీ మిగిలిపోతుందా? అన్న ప్రశ్నలు ప్రజల్లో ప్రతిధ్వనిస్తున్నాయి.ఈ మొత్తం వ్యవహారంపై తక్షణమే స్వతంత్ర విచారణ, విజిలెన్స్ ఉ ఎన్‌ఫోర్స్‌మెంట్ దర్యాప్తు జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమంగా అమ్మిన బియ్యానికి సంబంధించిన పూర్తి లెక్కలు ప్రజల ముందుంచాలని ఎమ్మిగనూరు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# డిప్యూటీ తాసిల్దార్ గా ఎంపికైన లావణ్య కు ఘన సన్మానం

**దేవనకొండ జనవరి 30 ( ఉత్తేజిత)**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ 2 పరీక్షలలో విజయం సాధించి డిప్యూటీ తాసిల్దార్ గా ఎంపికైన కె.లావణ్యను ఎఫ్ ఆర్ హైస్కూ యజమాన్యం ఘనంగా సన్మానం చేశారు. శు క్రవారం ఎఫ్ ఆర్ హైస్కూల్లో నిర్వహించిన సమావేశానికి పాఠశాల కరస్పాండెంట్ పీ.రఘునాథ్ అధ్యక్షత వహించారు. మండల టిడిపి కన్వీనర్ ఈ. విజయ్ భాస్కర్ గౌడ్, సింగల్ విండో అధ్యక్షులు ఈ. వీరశేఖర్ గౌడ్, కరివేముల మాజీ సర్పంచ్ ఈ .గిడ్డయ్య గౌడ్, నెల్లిబండ్ల మాజీ సర్పంచ్ మల్లికార్జున గౌడ్, టిడిపి నాయకులు రాజగోపాల్ గౌడ్, యువ నాయకులు శాంతి కుమార్, ఎఫ్ ఆర్ హై స్కూల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉచ్చిరప్ప, కరస్పాండెంట్ రఘునాథ్, డిప్యూటీ తాసిల్దారుగా ఎంపికైన కే లావణ్యను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితే తప్పనిసరిగా ఉన్నత స్థాయికి ఎదుగుతారని అలాంటి స్వభావాన్ని లావణ్యను చూసి నేర్చుకోవాలని చెప్పారు. 2012- 13 ఎస్ఎస్సి లో 9.7 మార్కులు సాధించి మండలంలోని టాపర్గా నిలిచారని అన్నారు. అలాంటి విద్యార్థి ఇంటర్మీడియట్ డిగ్రీ పరీక్షలో కూడ మంచి ఉత్తీర్ణత సాధించారని అనంతరం హైదరాబాదులో కోచింగ్ తీసుకొని ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ పరీక్షలలో ఘనవిజయం సాధించి డిప్యూటీ తాసిల్దారుగా ఎంపిక అవడం చాలా అభినందయం అని కొనియాడారు. లావణ్య ను స్ఫూర్తిగా తీసుకొని నేటి విద్యార్థులు చదువులో రాణించాలని హితవు పలికారు. లావణ్య ఇంకా ప్రజలకు సేవలు అందిస్తూ ఉన్నత పదవులు అధిరోహించాలని వారు కొనియాడారు. ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు గోపాల్, శ్రావణి, షబానా, లక్ష్మీ స్రవంతి, రంగస్వామి,ఎస్ఎండీ భాష, హేమలత తదితరులు పాల్గొన్నారు.

# దిశానిర్దేశం




దేశ స్వాతంత్ర్య సాధన కోసం తమ జీవితాలను అంకితం చేసిన మహాత్మా గాంధీ, డా. బీ.ఆర్. అంబేద్కర్, నేతాజీ సుభాష్ చంద్రబోస్, భగత్‌సింగ్, జవహర్‌లాల్ నెహ్రూ తదితర మహనీయుల త్యాగాలు భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయి. స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం అనే విలువలను పునాదిగా చేసుకొని వారు చూపిన మార్గమే నేటి ప్రజాస్వామ్య భారతానికి దిశానిర్దేశం చేసింది. ఈ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా దేశం కోసం ప్రాణత్యాగం చేసిన ప్రతి స్వాతంత్ర సమరయోధునికి వినమ్రంగా, గౌరవప్రదంగా శ్రద్ధాంజలి అర్పిస్తున్నాము. వారి ఆశయాలను కాపాడటం, వారు కన్న కలల భారతదేశాన్ని నిర్మించటం మనందరి సామూహిక బాధ్యత.

# లడ్డూల తయారీకి కల్తీ నెయ్యి వాడారని సిట్ రిపోర్టులో స్పష్టంగా ఉంది..

**టీటీడీ నిబంధనలు మార్చడం సిగ్గుచేటు :- సింగిల్ విండో అధ్యక్షులు ఎన్వి రామాంజినేయులు**

**గోనెగండ్ల ఉత్తేజిత న్యూస్ :**



కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గం మండలకేంద్రమైన గోనెగండ్లలో ఎమ్మిగ నూరు ఎమ్మెల్యే బీవీ జయనగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు గోనెగండ్ల సింగిల్ విండో అధ్యక్షులు ఎన్వి రామాంజనేయులు మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ తిరుపతయ్య నాయుడు శ్రీధర్ నాయుడు అడ్వకేట్ చంద్రశేఖర్ రంగస్వామి నాయుడు మాజీ మండల కన్వీనర్ నజీర్ సాహెబ్ మాట్లాడుతూ వైకాపా నాయకులు కాసుల కోసం కక్కుర్తి పడి కల్తీ నెయ్యితో తిరుమల పవిత్రను దెబ్బతీశారని విమర్శించారు. పాలు లేకుండా కల్తీ నెయ్యి తయారు చేసి దాంతోనే స్వామివారికి ప్రసాదాలు చేసినట్లు సిట్ దర్యాప్తు ద్వారా వెలుగులోకి వచ్చాయని విమర్శించారు. వైసీపీ పాలనలో టీటీడీ నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి, విచిత్ర కంపెనీలకు ఎలాంటి విచారణ లేకుండా టెండర్లు కట్టబెట్టిందని ఆరోపించారు. ఈ కుంభకోణంలో దాదాపు రూ.235 కోట్ల స్వామివారి నిధులను దుర్వినియోగం చేశారని దుయ్యబట్టారు. నెయ్యి పేరుతో రసాయనాల మిశ్రమాన్ని తిరుమలకు సరఫరా చేశారని. రసాయనాలతో లడ్డూ చేసి భక్తుల మనోభావాలు దెబ్బతీశారని మండిపడ్డారు. వైసీపీ అరాచకాలను ప్రజలకు వివరిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# డాక్టర్ అబ్దుల్ హఖ్ ఉర్దూ యూనివర్సిటీ పనులకు పునఃప్రారంభం

**: ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రి టీజీ భరత్,**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జనవరి 30:**

ఓర్వకల్లు విమానాశ్రయం ప్రాంతంలో ఉన్న డాక్టర్ అబ్దుల్ హఖ్ ఉర్దూ యూనివర్సిటీలో నిలిచిపోయిన పనుల పునఃప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి టీజీ భరత్ తో కలిసి టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు, పాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, ఏపీ ఈ డబ్ల్యూ ఐడీసీ రాష్ట్ర డైరెక్టర్ జి నాగ ముని పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,నిరుపయోగంగా మారిన ఉర్దూ యూనివర్సిటీ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని మంత్రి టీజీ భరత్ యూనివర్సిటీ అభివృద్ధి కోసం కోటి రూపాయల నిధులను మంజూరు చేశారు. ఈ నిధులతో యూనివర్సిటీకి సంబంధించిన పనులను తిరిగి ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మంత్రి టీజీ భరత్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ, కూటమి ప్రభుత్వంలోనే ఉర్దూ యూనివర్సిటీకి సంబంధించిన అన్ని పనులను పూర్తి చేసి, విద్యార్థులకు పూర్తి స్థాయిలో ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, మరియు ఏపీ డబ్ల్యూ ఐ డి సి రాష్ట్ర డైరెక్టర్ జి నాగముని కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీబీఐ నివేదికతో కూటమీ రాజకీయాల బండారం బహిర్గతం

**భక్తుల మనోభావాలతో ఆటలాడారు, క్షమాపణలు చెప్పాల్సిందే.**

**వైసిపి రైతు విభాగపు రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి శ్రీనివాస్ రెడ్డి.**

**తుగ్గలి: ఉత్తేజిత న్యూస్:**



తిరుపతి టీటీడీ లడ్డూ వివాదంపై సీబీఐ విచారణ నివేదిక వెలువడిన నేపథ్యంలో అధికార కూటమిపై వైసీపీ నేతలు తీవ్రస్థాయిలో ఎదురుదాడికి దిగారు. లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు కలవలేదని సీబీఐ స్పష్టంగా పేర్కొనడంతో,ఈ మొత్తం వివాదం రాజకీయ దురుద్దేశంతోనే సృష్టించారని వైసీపీ నేతలు ఆరోపించారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్ కావాలనే తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. మండల కేంద్రమైన తుగ్గలిలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి కుమారుడు వైసిపి రైతు విభాగపు రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేశ చరిత్రలో దేవుడిని కూడా రాజకీయాలకు వాడుకున్న దుర్బుద్ధి చంద్రబాబుకే సొంతం అన్నారు. టీటీడీ లడ్డులో పంది కొవ్వు కలిసిందంటూ ప్రచారం చేసి భక్తుల విశ్వాసాలను దెబ్బతీశారని,చంద్రబాబు మాట విని దుర్గగుడి మెట్లు కడిగిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు మళ్లీ వచ్చి మెట్లు కడిగి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. గత ఏడాది వరదల సమయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని,ఆ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే టీటీడీ లడ్డూ వివాదాన్ని తెరపైకి తెచ్చారని శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. సీబీఐ రిపోర్ట్ వచ్చిన తర్వాత ఒక్క కూటమి నేత కూడా మాట్లాడలేని పరిస్థితి వచ్చిందన్నారు. టీటీడీ ప్రతిష్టను ప్రపంచ వ్యాప్తంగా తీసుకెళ్లిన ఘనత జగన్ మోహన్ రెడ్డిదేనని స్పష్టం చేశారు. టీటీడీ లడ్డూ అంశంపై చంద్రబాబు,పవన్ నీచ రాజకీయాలు చేస్తున్నారని,సనాతన ధర్మం పేరుతో అపచారం చేసి భక్తుల్లో ఆందోళనలు సృష్టించారన్నారు. సీబీఐ స్పష్టంగా జంతువుల కొవ్వు కలవలేదని తేల్చినా కూడా కూటమి నేతలకు సిగ్గు రావడం లేదని మండిపడ్డారు. చంద్రబాబు,పవన్ కళ్యాణ్ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో చెంపలు వేసుకుని క్షమాపణలు చెప్పాలని,అలిపిరి మెట్లు కడిగినంత మాత్రాన వారికి ప్రాయశ్చిత్తం కాదని వ్యాఖ్యానించారు.

**చెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు.....** ఈ సందర్భంగా తుగ్గలిలోని చెన్నకేశవస్వామి వద్ద శ్రీనివాస్ రెడ్డి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల మనోభావాలు కాపాడాలని,తప్పుడు ప్రచారాల నుంచి దేవాలయాలను రక్షించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి తుగ్గలి మోహన్ రెడ్డి,వైసిపి తాలూకా ఐటి అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, వైసీపీ సీనియర్ నేతలు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ను అవమానిస్తే సహించం

**టిడిపి సీనియర్ నాయకుడు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జనవరి 30 :**




పేదల పాలిటి పెన్నిధి సంక్షేమల సారధి స్వర్గీయ నందమూరి తారక రామారావును అవమానిస్తే సహించేది లేదు.

సోషల్ మీడియా లో అనుచిత వ్యాఖ్యలు ( ఎక్స్ వేదికలో "కల్యాణ్ బాబు ఫాన్" అకౌంట్ లో పోస్ట్ చేసిన వ్యక్తిపై)చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నందికొట్కూరు మండల పరిధిలో ని బ్రాహ్మణకొట్కూరు పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ కి నందికొట్కూరు మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి కంప్లైంట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణకొట్కూరు సొసైటీ చైర్మన్ మద్దూరు సర్వోత్తమరెడ్డి, మాజీ సర్పంచ్ ఖాలీలు బేగ్, నాయకులు లక్ష్మీనారాయణ, ఖాజామోహిద్దీన్, లాడెన్, మద్దిలేటి మరియు ఇతర టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు శ్రీ భాస్కర్ల చంద్రశేఖర్ గారికి పట్టుపగ్గాలు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**




ఎమ్మిగనూరు జనవరి 30 శుక్రవారం మండలం దేవిబెట్ట గ్రామంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ రంగస్వామి జాతర సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కీ. శే. శ్రీ బి.వి. మోహన్ రెడ్డి గారి స్మారకార్థం,ఎమ్మిగనూరు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ .బి.వి. జయ నాగేశ్వర రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఒంగోలు ఎద్దుల బలప్రదర్శన పోటీలను ఘనంగా ప్రారంభించారు. అనంతరం, ఈ శుభ సందర్భంలో స్థానిక నాయకులు వి. సోమేశ్వర రెడ్డి గారి నివాసానికి వెళ్లివిందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కురువ మల్లయ్య, ఎమ్మిగనూరు మండల అధ్యక్షులు కురువ వెంకటేష్, మరియు సభ్యులు రాజేష్, అయ్యలప్ప, సురేష్ చౌదరి, క్లస్టర్ కన్వీనర్ కురువ నాగరాజు,మరియు స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్.ఎస్.ఎస్. శతాబ్ది ఉత్సవలు

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జనవరి 30 :**



విజయవాడలోని భవిష్య భారతం కార్యక్రమం స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ ప్రాంగణంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్.ఎస్.ఎస్.) శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్కు చెందిన విభిన్న రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న 300 మంది ప్రతిభావంతులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి నందికొట్కూరు పట్టణానికి చెందిన గుజ్జుల గౌరీశ్వర నాయుడు ఎంపిక కావడం గర్వకారణం ముఖ్య అతిథిగా మోహన్ భాగవత్ మాట్లాడుతూ ప్రపంచమంతా ఒకే కుటుంబంగా భావించడమే వసుదైక కుటుంబం. వ్యక్తి వికాసంతో పాటు సమాజ వికాసమే ఆర్.ఎస్.ఎస్. లక్ష్యం అని తెలిపారు. అనంతరం ఆర్.ఎస్.ఎస్. 100 ఏళ్ల సేవా ప్రస్థానంపై ఫోటో ఎగ్జిబిషన్ ఆర్.ఎస్.ఎస్. 100 సంవత్సరాల సేవా ప్రయాణాన్ని ప్రతిబింబించే ఫోటో ఎగ్జిబిషన్ సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు స్కాలర్స్ స్కూల్ ఫౌండర్ శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వాస్తవ పరిస్థితులను బడ్జెట్ గుర్తించేనా?

ఏటేటా బడ్జెట్‌కు ముందు ఆర్థిక సర్వే ప్రవేశ పెట్టడం, దానిపై పెద్దగా పట్టింపు లేకుండా బడ్జెట్ ప్రవేశ పెట్టడం..తూతూ మంత్రంగా సాగిపోతోంది. దేశంలో వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని బడ్జెట్ ప్రతిపాదనలు రావడం లేదు. మూడో ఆర్థిక శక్తిగా ఎదగాలన్న మాటలకు చేతలకు పొంతన లేకుండా పోతోంది. నిజం చెప్పాలంటే ప్రజలను మభ్యపెట్టడబం తప్ప, వాస్తవాలను పాలకులు గ్రహించడం లేదు. ప్రపంచ ఆర్థిక మాంద్యం తరుముకు వస్తున్న వేళ దేశీయంగా దిద్దుబాటు చర్యలు తీసుకోవడం లేదు. యువతకు చేతినండా పిన కల్పించడం, ధరలను అదుపు చేయడం, నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టడం వంటి చర్యలను గుర్తించడం లేదు. అమెరికా వీసాల కట్టడితో మనదేశం నుంచి వెళుతున్న నిరుద్యోగులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. అక్కడా ఉద్యోగాల కల్పన అన్నది భ్రమగా మారింది. ప్రపంచంలో డాలర్ పతనం ప్రారంభం అయ్యింది. ఈ ప్రభావం భారత్‌పై తీవ్రంగా పడింది. ట్రంప్ సుంకాల కారణంగా మాన మార్కెట్లు కుదేలవుతున్నాయి. దీనిపైనా ముందస్తు వ్యూహం ఉండాలి. చెప్పాలంటే ప్రతికూల పరిస్థితుల్లో దేశం ముందుకు వెళ్లే ప్రయత్నాలు సాగాలి. మన ఉత్పత్తులను మనం ఉపయోగించే పరిస్థితి రావాలి. దేశంలోని యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించడం ద్వారా వస్తూత్పత్తిని పెంచుకోవచ్చు. ధాన్యం దిగుబబడులకు అనుగుణంగా మార్కెట్ లేదు. ఇవన్నీ కూడా బడ్జెట్‌లో ఎప్పుడూ చర్చించడం లేదు. ప్రస్తుతం అంటే ఫిబ్రవరి1న ప్రవేశ పెట్టే బడ్జెట్‌లో చర్చిస్తారా అన్నది చూడాలి. మనకున్న సహజ వనరులను, మానవవనరులను ఎలా జోడించి వినియోగించుకోగలమో అన్న ప్రణాళిక లేకుండా బడ్జెట్ ప్రతిపాదనలు సాగుతున్నాయి. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాలని పరితపిస్తున్న భారత్ ఒకవైపు అవకాశాలు, మరోవైపు ముప్పులు పొంచివున్నట్లు జాతీయ ఆర్థిక సర్వే అభిప్రాయపడింది. అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చితి నెలకొన్న పరిస్థితుల్లోనూ భారత్ వచ్చే ఆర్థిక సంవత్సరంలో 7.4 శాతం వృద్ధిరేటు సాధిస్తుందని ఆర్థిక సర్వే అంచనా వేసింది. ముఖ్యంగా ప్రపంచాన్ని ఊపేస్తున్న ఏఐ విప్లవాన్ని అందిపుచ్చుకుంటే అమెరికా తర్వాత అత్యధిక ఏఐ లిటరేట్స్ ఉన్న భారతదేశం జీడీపీ పరంగా ఎక్కడికో వెళ్లిపోతుందని అంచనా వేస్తోంది. కంపెనీలన్నీ ఏఐ రంగంలో లక్షల కోట్ల డాలర్ల పెట్టుబడులు కుమ్మరించిన నేపథ్యంలో ఏమైనా తేడా వస్తే మొత్తం ప్రపంచ ఆర్థిక వ్యవస్థే 2008 తరహా సంక్షోభంలో కూరుకుపోతుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఇలా జరిగే అవకాశం 10 నుంచి 20 శాతం వరకు ఉందని, దాన్ని విస్మరించలేమని చెప్పింది. అదే జరిగితే మనుగడ పోరాటంలో భాగంగా మహామహా ఐటీ కంపెనీలు పెట్టే బడ్జెట్ కోతల్లో ప్రధానంగా సమిధలయ్యేది భారతీయవైట్ కాలర్ ఉద్యోగులేనని హెచ్చరించింది. ఏఐ అమల్లోకి వచ్చిన 2022 నుంచే రొటీన్ ఉద్యోగాల కోతలు మొదలయ్యాయని, ఆర్థిక సంక్షోభం ఖాయమైతే తీవ్రత ఊహించలేని విధంగా ఉంటుందని అప్రమత్తం చేసింది. కేంద్రం ఏఐ ఆర్థిక మండలిని ఏర్పాటు చేసి, ఉద్యోగాలను కాపాడుకొనే మార్గాలను అన్వేషించాలని పిలుపునిచ్చింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం పార్లమెంటులో ఎకనామిక్ సర్వేను ప్రవేశ పెట్టారు. దీని ప్రకారం.. 2026-27 ఆర్థిక

# నాటు సారా స్థావరాలపై దాడులు

**:450 లీ,,బెల్లం వుట ధ్వంసం**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జనవరి 30:**



అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ కర్నూల్ ఆర్. హనుమంతరావు ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎస్.రవికుమార్ సూచనల మేరకు, నందికొట్కూరు ఇన్స్పెక్టర్ ఎన్.రామాంజనేయులు, నందికొట్కూరు సబ్ ఇన్స్పెక్టర్లు జఫరుల్లా, భాష్యం శ్రీనివాసులు, కర్నూలు ఎన్ఫోర్స్మెంట్ ఎస్.ఐ మధుసూదన్ రెడ్డి ల సిబ్బంది తో కలిసి నందికొట్కూరు మండలం, అల్లూరు గ్రామానికి చెందిన దాసరి వంశీ (23)అనే వ్యక్తి వద్ద ఎనిమిది లీటర్ల నాటుసారాయి స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి విచారించడం జరిగింది. అనంతరం కొల్లబావపురం గ్రామ సమీప అటవీప్రాంతంలో 30 ప్లాస్టిక్ బిందెలలో 450 లీటర్ల నాటుసారా తయారీకి సిద్ధం చేసిన బెల్లం పూటను ధ్వంసం చేయడం జరిగింది. ఈ దాడులలో సిబ్బంది శేఖర్ నాయకుడు, శివన్న, సుధీర్ కుమార్, మధుసూదన్ ప్రసాద్, సంధ్యా రాణి, రాజశేఖర్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరు జిల్లా కోసం 27వ రోజు దీక్షలు విజయవంతం




**కర్నూలు జిల్లా ఉత్తేజిత ఊ**

ఎమ్మిగనూరు జనవరి 30 శుక్రవారం జిల్లా కావాలంటే ఎమ్మిగనూరు ప్రధాన కూడలిలో 27వ రోజు నిరాహార దీక్షలు విజయవంతమైనవి. జిల్లాల పునర్విభజన అంశం తెరమీద కొస్తే మొదటగా ఎమ్మిగనూరు నియోజకవర్గాన్ని పరిశీలించాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఏమాత్రం ఎమ్మిగనూరుకు అన్యాయం జరిగిన సహించేది లేదని ప్రభుత్వాన్ని జేఏసీ నాయకులు హెచ్చరించారు. ఐదు నియోజకవర్గాల జిల్లా అర్హతలలో ఎమ్మిగనూరు మొదటి స్థానంలో ఉందని ముఖ్యంగా ప్రభుత్వానికి ఆర్థిక భారాన్ని తగ్గిస్తుందని ఇప్పటికే నిర్మితమైన భవనాలు మరియు వేల ఎకరాల ప్రభుత్వ భూములు తాగు మరియు సాగునీటి వనరులు పుష్కలంగా ఉన్నాయని ముఖ్యంగా పర్యాటక కేంద్రం మంత్రాలయం పక్కనే ఉండటం దైవదర్శనానికి వచ్చే వేలాదిమంది భక్తులు ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు వీఐపీలు విశ్రాంతి తీసుకోవడానికి ఎమ్మిగనూరు అనువైన ప్రాంతమని ఇక్కడ వసతి గృహములు ఏర్పాటు చేసిన ఎక్కడా లేని ఈ మంచి వాతావరణానికి ముగ్దలు అవుతారని జేఏసీ నాయకులు తెలిపారు. ఎమ్మిగనూరును గుర్తించకపోతే రాజకీయ పార్టీలను కూడా ఎమ్మిగనూరు ప్రజలు కనుమరుగు చేస్తారని జెఏసి నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో రాజేష్ రంగయ్య చిన్ని ప్రసాద్ చార్లెస్ గోవిందమ్మ బతకమ్మ రాజోలప్ప నాని రాము భాష తదితరులు పాల్గొన్నారు.

# మెడ నల్లగా మారిందా..



చాలా మందికి ముఖం తెల్లగా ఉన్నా మెడ మాత్రం నల్లగా ఉంటుంది. దీనికి చాలానే కారణాలు ఉన్నాయి. మరి ఈ సమస్య తగ్గడానికి కొన్ని టిప్స్ హెల్ప్ చేస్తాయి. అవేంటో తెలుసుకోండి.

మెడ నల్లగా మారిందా.. వీటిని రాస్తే మెరిసిపోతుంది.. సెల్ఫ్ కేర్ అనేది చాలా ముఖ్యం. మన బాడీలోని ప్రతి అవయవసం అందంగా, శుభ్రంగా ఉండాలని కోరుకుంటాం. ముఖం దగ్గర్నుంచి పాదాల వరకూ ప్రతి అవయవం కూడా బ్యూటీఫుల్‌గా మెరవాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. ఈ నేపథ్యంలో అందరూ ముఖ సౌందర్యాన్ని కాపాడుకుంటారు. కానీ, మెడ భాగాన్ని నిర్లక్ష్యం చేస్తారు. దీంతో ముఖం మెరిసినట్లుగా మెడ అందంగా ఉండదు. దీనికి కూడా కొన్ని టిప్స్ ఉన్నాయి. అవేంటో తెలుసుకోండి.

ఆపిల్ సైడర్ వెనిగర్.. చర్మంలో పీహెచ్ స్థాయిలు తక్కువగా ఉన్నప్పుడు చర్మం నల్లగా మారుతుంది. అలాంటి సమస్యకి ఆపిల్ సైడర్ వెనిగర్ చక్కగా హెల్ప్ చేస్తుంది. ఇది మీ చర్మంలోని మృతకణాలను దూరం చేసి సహజ మెరుపుని అందిస్తుంది.

దీనికోసం మీరు రెండు టేబుల్ స్పూన్ల యాపిల్ సైడర్ వెనిగర్ తీసుకుని నాలుగు టేబుల్ స్పూన్ల నీటిలో వేసి బాగా కలపాలి. తర్వాత ఓ కాటన్ బాల్ తీసుకుని అందులో ముంచి మెడ భాగంలో అప్లై చేయండి. 10 నిమిషాల పాటు అలానే ఉంచి తర్వాత క్లీన్ చేయాలి. దీంతో సమస్య తగ్గిపోతుంది.

బంగాళాదుంప.. బంగాళదుంపల్లోనూ బ్లీచింగ్ లక్షణాలు ఉన్నాయి. ఇవి మీ చర్మ రంగుని మెరిపిస్తుంది. మెడపై మచ్చలు, మొటిమలు ఉన్నా దీనిని వాడొచ్చు.

ఏం చేయాలంటే.. ముందుగా బంగాళాదుంప తీసుకుని బాగా కడిగి క్లీన్ చేయాలి. దీనిని చక్కగా తురిమి రసం తీయాలి. ఇప్పుడు కాటన్ బాల్ తీసుకుని అందులో ముంచి మెడకి అప్లై చేయాలి. తర్వాత గోరువెచ్చని నీటితో క్లీన్ చేయాలి.

# జుట్టు పెరగాలంటే ఈ ఆయిల్స్‌తో మసాజ్...





జుట్టు బలహీనంగా మారితేనే జుట్టు చిట్లిపోతుంది. అదే విధంగా స్కాల్ప్ హెల్దీగా ఉంటేనే జుట్టు పొడుగ్గా, ఆరోగ్యంగా మెరుగ్గా అవుతుంది. అయితే, జుట్టుని కొన్ని ఆయిల్స్‌తో మసాజ్ చేస్తే జుట్టు బలంగా పెరిగి హెల్దీ, షైనీగా ఉంటుంది. అలాంటి కొన్ని ఆయిల్స్ గురించి తెలుసుకుందాం.

ఉసిరి నూనె.. ఈ ఆయిల్ ఆయుర్వేద పరంగా చాలా మంచిది జుట్టుని కండీషనింగ్ చేయడంలో ఈ నూనె పని చేస్తుంది. దీంతో జుట్టు ఒత్తుగా, పొడుగ్గా పెరుగుతుంది. గ్రే హెయిర్‌ని దూరం చేయడంలో హెల్ప్ చేస్తుంది.



ఆర్గాన్ ఆయిల్.. ఆర్గాన్ ఆయిల్ ఎక్కువ ధర అయినప్పటికీ జుట్టు పెరుగుదలకి అవసరమైన పోషకాలను కలిగి ఉంటుంది. ఇందులో ఎక్కువగా విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్స్, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉన్నాయని ఇవి జుట్టు పెరుగుదలకి సహజ కండీషనర్‌గా పనిచేస్తుంది.



బాదం నూనె.. బాదం నూనె కాస్తా ధర ఎక్కువే అయినప్పటికీ.. కొబ్బరి నూనె కంటే కాస్తా మందంగా ఉంటుంది. జుట్టు పెరుగుదలని పెంచుతుంది. ఈ ఆయిల్‌లో విటమిన్స్ బి, కె, ఇలు ఉన్నాయి. జుట్టు హెల్త్‌ని కాపాడేందుకు ఈ ఆయిల్ చాలా ముఖ్యం. విటమిన్ ఇ ట్యాబ్లెట్స్ వాడేవారికి జుట్టు స్పీడ్‌గా పెరుగుతుంది. అదే విధంగా ఈ ఆయిల్ వాడినప్పటికీ మంచి బెనిఫిట్స్ ఉంటాయి.

ఆవ నూనె.. స్కాల్ప్ హెల్త్ కోసం ఆవాల నూనె బాగా హెల్ప్ చేస్తుంది. దీని వాసన అంతగా బాగోదు. ఇది చలికాలంలో చాలా బెస్ట్ అని చెప్పొచ్చు. వేడిని ప్రేరేపించి సర్క్యులేషన్ పెంచుతుంది. జుట్టుని బలంగా, ఆరోగ్యంగా మార్చగలదు.



ఆలివ్ ఆయిల్.. ఆలివ్ ఆయిల్‌లో విటమిన్ బి1, కాల్షియం, కాపర్, ఫాస్పరస్, ఐరన్, మెగ్నీషియం, జింక్‌లు పుష్కలంగా ఉంటాయి. ఇది స్కాల్ప్‌ని క్లీన్ చేసి హెయిర్‌ని సాఫ్ట్‌గా చేస్తుంది. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉన్నాయి. ఇవి చుండ్రుని తగ్గిస్తాయి. వెంట్రుకల్ని మెరిసేలా చేయడంలో ఈ ఆయిల్ బాగా హెల్ప్ చేస్తుంది.

కొబ్బరినూనె.. మొదట్నుంచీ జుట్టుకి అప్లై చేసే ఆయిల్‌లో కొబ్బరినూనె ముందుంటుంది. కొబ్బరినూనెలో ఫ్యాటీ యాసిడ్ లారిక్ యాసిడ్ ఉంటుంది. ఇది జుట్టుని హెల్దీగా చేస్తుంది. దెబ్బతిన్న జుట్టుని హెల్దీగా చేస్తుంది.



ఇది మందంగా ఉండకుండా తేలిగ్గా ఉండి స్కాల్ప్‌లోకి తీసుకెళ్తుంది. కాబట్టి, హెల్దీగా చేయడంలో ఈ ఆయిల్ బాగా పనిచేస్తుంది.



మసాజ్ చేయడం ఎలా.. జుట్టుకి ఆయిల్ మసాజ్ చేయడం వల్ల రక్త ప్రసరణ పెరుగుతుంది. జుట్టు పెరుగుదలని పెంచుతుంది. దీని వల్ల చుండ్రు తగ్గుతుంది. ఎలా అప్లై చేయాలంటే.. ముందుగా చిక్కులే కుండా దువ్వండి, తలకి నూనె రాయండి, మసాజ్ చేయడం వల్ల జుట్టు ఆరోగ్యానికి హెల్ప్ చేస్తుంది. తర్వాత జుట్టుకి మొత్తం అప్లై చేయండి. టవల్, షవర్ క్యాప్‌తో కవర్ చేసి 2 గంటలు, రాత్రంతా అలానే వదిలేయాలి. మరుసటి రోజు షాంపూ చేయండి.













# మార్నింగ్ తినకూడని ఫుడ్స్..

మన మార్నింగ్ ఎంత హెల్దీగా స్టార్ట్ అయితే, డే మొత్తం కూడా అంతే హెల్దీగా ఉంటుంది. అందుకోసం ఉదయాన్నే కొన్ని ఫుడ్స్‌ని అవాయిడ్ చేయడం మంచిది.

మనం ఉదయాన్నే హెల్దీ ఫుడ్ తీసుకోవాలి. అప్పుడే పనిచేయడానికి కావాల్సినంత శక్తి, పోషకాలు మనకి లభిస్తాయి. కొంతమంది కొన్ని ఫుడ్స్‌ని హెల్దీగా అనుకుంటారు. వీటిని బిస్కెట్స్, బ్రెడ్స్.. మరికొంతమంది బిస్కెట్స్, బ్రెడ్స్ తింటారు. ఇది కూడా మంచిది కాదు. దీని వల్ల శక్తి తగ్గుతుంది. దీని వల్ల డీహైడ్రేషన్ వస్తుంది. దీని వల్ల బిస్కెట్స్, బ్రెడ్స్ తింటే తలనొప్పి కూడా పెరుగుతుంది. దీని వల్ల ఉదయాన్నే శక్తి తగ్గడంతో పాటు అసిడిటీ సమస్యలొస్తాయి.

పాన్ కేక్.. కొంతమంది ఉదయాన్నే పాన్ కేక్స్ తింటారు. చాలా మంది పాన్ కేక్స్ తయారు చేస్తారు. ఎందుకంటే, అవి త్వరగా చేస్తాం. త్వరగానే జీర్ణమవుతాయి. వీటిని తింటే శక్తి తగ్గుతుంది. వీటిని తినగానే ఇంకా స్వీట్ క్రేవింగ్స్ పెరుగుతాయి. కాబట్టి, వీటిని తినకపోవడమే మంచిది.

జ్యూస్.. కొంతమంది టీ బదులు జ్యూసెస్ తాగుతారు. ఇది కూడా మంచిది పద్ధతి కాదు. జ్యూస్ చేసేటప్పుడు అందులో పీచు తగ్గిపోతుంది. ఇది రక్తంలో చక్కెర పరిమాణాన్ని పెంచుతుంది. మీరు షుగర్ వేయకపోయినా.. దీని వల్ల బాడీలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. షుగర్ పేషెంట్స్‌కి ఇది మంచిది కాదు. కాబట్టి, పండ్లని జ్యూస్ చేయకుండా అలానే తినాలి. ఇది కూడా ఏదైనా సాలిడ్ ఫుడ్ తీసుకున్నాక తినాలి.

టీ.. ఉదయాన్నే టీ తాగితే అంత మంచిది కాదు. మీరు ఉదయాన్నే టీ తాగితే పొట్టలో యాసిడ్స్ పెరుగుతాయి. ఇది బ్లడ్‌లో చక్కెర స్థాయిలను పెంచి గుండెల్లో మంటని, నొప్పి, మలబద్ధకం వంటి సమస్యల్ని తీసుకొస్తుంది. కాబట్టి, ఉదయాన్నే టీ తాగడం అంత మంచిది కాదు. ఏం తినాలంటే.. ఇప్పటివరకూ ఏం తినకూడదో చూశాం. ఇప్పుడు ఏం తినాలంటే ఫైబర్, పోషకాలు ఎక్కువగా ఉండే ఫుడ్స్ తినాలి.


# క్యాబేజి ఇలా తీసుకుంటే బాడీలోని కొలెస్ట్రాల్ కరుగుతుందట..



క్యాబేజీ తింటే ఆరోగ్యానికి చాలా మంచిది. వీటిని తినడం వల్ల బరువు తగ్గడం నుంచి అనేక సమస్యలు దూరమవుతున్నాయి. వీటిలోని విటమిన్స్, యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. ఈ క్యాబేజీని తింటే బరువు తగ్గుతారని చెబుతున్నారు నిపుణులు.

పోషకాలు.. క్యాబేజీ, కాలీ ఫ్లవర్, బ్రకోలీ వంటి కూరగాయల్లో పోషకాలు ఉన్నాయి. వీటిలో..ప్రోటీన్స్, కాల్షియం, ఐరన్, విటమిన్ సి, విటమిన్ ఎ, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ ఆరోగ్యానికి చాలా మంచిది.

అధిక బరువు..బరువు ఎక్కువగా ఉన్నవారు.. బరువు తగ్గాలంటే డైట్ చేంజ్ చేయడం వర్కౌట్ వంటివి చేయాలి. కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉండడం వల్ల బరువు పెరుగుతుంటారు. అయితే, ఇలాంటప్పుడు మనం కొన్ని ఫుడ్స్ తింటే కొలెస్ట్రాల్‌ని కరిగించడం ఈజీ అవుతుంది. అందులో క్యాబేజీ కూడా ఒకటి. చలికాలంలో సాధారణ పనులు చేయడమే చాలా కష్టమైన పని.



కానీ, క్యాబేజీ, బ్రకోలీ వంటి తీసుకుంటే బరువు తగ్గుతారు.

ఇమ్యూనిటీ.. మనకి ఎలాంటి హెల్త్ ప్రాబ్లమ్స్ రాకుండా ఉండాలంటే ఇమ్యూనిటీ బలంగా ఉండాలి. క్యాబేజీ, బ్రకోలీ, పాలకూర, కాలీఫ్లవర్ తీసుకుంటే ఇమ్యూనిటీ బలంగా మారుతుంది. దీని వల్ల చాలా సమస్యలు దూరమవుతాయి.

కొలెస్ట్రాల్ కరగడం.. క్యాబేజీ, బ్రకోలీ, కాలీ ఫ్లవర్‌లో పీచు పదార్థం ఎక్కువగా ఉంటుంది. ఈ ఫైబర్ త్వరగా కరిగే ఫైబర్. ఇవి బాడీలోని చెడు కొలెస్ట్రాల్ కరిగించడంలో హెల్ప్ చేస్తుంది. ముఖ్యంగా బెల్లీ ఫ్యాట్‌ని తగ్గిస్తుంది. దీని ద్వారా



టాక్సిన్స్ కూడా బయటకు పంపడంలో సాయపడుతుంది.

దృష్టి సమస్యలు దూరం.. కంటి చూపుని దూరం చేయడంలో ఆకుకూరలు కీ రోల్ పోషిస్తాయి. బ్రకోలీ, క్యాబేజీలో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. ఇవి దృష్టి సమస్యల్ని దూరం చేస్తుంది. కంటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది.



ఎలా తీసుకోవాలి.. క్యాబేజీ, బ్రకోలీని రెగ్యులర్‌గా తీసుకుంటే బరువు తగ్గుతారు. వీటిని జ్యూస్, స్మూతీలా తీసుకోవాలి. దీని వల్ల పొట్టలోని కొవ్వు కరుగుతుంది. రుచిగా ఉండాలంటే నిమ్మరసం, పచ్చి పాలకూర, జీలకర్ర పొడిని కూడా కలపొచ్చు.

# మినీ మీల్ డైట్‌తో సులభంగా బరువు తగ్గొచ్చు..!





ఈ రోజుల్లో ఎక్కువమంది ఎదుర్కొనే సమస్య.. అధిక బరువు. ఆరోగ్యం, అందం.. కారణం ఏదైనా గానీ చాలామంది బరువు తగ్గడానికి ఎంతో ప్రయత్నిస్తూ ఉంటారు. అయితే, బరువు తగ్గాలని కఠినమైన డైట్‌లు, రుచి లేని ఆహారం తింటూ ఉంటారు. కొంతమంది ఈ ఆహారం తినలేక.. బరువు తగ్గడం అన్న మాటే వదిలేస్తారు. వెయిట్ లాస్ అంటే.. టేస్టీ ఫుడ్‌ను దూరం పెట్టడం కాదు. మినీ మీల్ అనే కాన్సెప్ట్ మీరు టార్గెట్ రీచ్ అవ్వడానికి సహాయపడుతుంది. మీరు రుచికరంగా తింటూనే.. ఎఫెక్టివ్‌గా బరువు తగ్గుతారు. మినీ మీల్స్‌లో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి, కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇవి వండటం కూడా ఈజీ, మిమ్మల్ని ఎక్కువసేపు నిండుగా ఉంచుతాయి. మీరు బరువు తగ్గడానికి సహాయపడే.. వెజిటబల్ ఉప్మా..

వెజిటబుల్ ఉప్మా క్యాలరీ-కాన్షియస్ మినీ మీల్, ఇది మీ వెయిట్‌లాస్ జర్నీకి ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. దీనిలో కూరగాయలు ఎక్కువగా ఉంటాయి. ఇదీ తీసుకుంటే మన శరీరానికి విటమిన్ ఎ, విటమిన్ సి, బీటా-కెరోటిన్, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా అందుతాయి. వెజిటబల్ ఉప్మా.. మధ్యాహ్నం పూట మీ ఆకలి బాధలకు గుడ్ బై చెప్తుంది. మీరు ఫిట్‌గా ఉండటానికి అవసరమైన అన్ని పోషకాలూ.. దీనిలో ఉంటాయి. ఇది క్యాలరీలను ఈజీగా బర్న్ చేస్తుంది. మీ శరీరం నుంచి కొవ్వును తొలగిస్తుంది. మీ బ్రేక్‌ఫాస్ట్‌లో ఇది తీసుకుంటే.. రోజంతా యాక్టివ్‌గా ఉంటారు. ఇది వండటం కూడా సులభమే.





టోస్ట్, ఆమ్లెట్.. వెయిట్ లాస్ డిష్‌లో ఎగ్ లేకుండా ఎలా ఉంటుంది. మీరు బరువు తగ్గాలనుకుంటే.. మీ ఆమ్లెట్‌ను హోల్‌గ్రెయిన్ టోస్ట్‌తో జత చేయండి. అంతేకాదు, ఆమ్లెట్‌లో కూరగాయల ముక్కలు ఎక్కువ ఉండేలా చూసుకోండి. గుడ్డు.. ప్రొటీన్ స్టోర్ హౌస్. ప్రొటీన్ మీ కడుపును నిండుగా ఉంచుతుంది, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అంతేకాదు ఆమ్లెట్‌లోని కూరగాయలు.. శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి. మీ మినీ మీల్‌లో టోస్ట్, ఆమ్లెట్ చేర్చుకుంటే.. త్వరగా బరువు తగ్గుతారు.



పెసర మొలకలు.. బరువు తగ్గడానికి.. పెసరలు ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. మీరు బరువు తగ్గాలనుకుంటే.. రోజు ఓ కప్పు మొలకెత్తిన పెసరలు తినండి. పెసర్లలో ప్రొటీన్, ఫైబర్ అధికంగా ఉంటుంది. రోజూ మీ డైట్ పెసర్లు చేర్చుకుంటే.. శరీరంలో కొలెస్ట్రాల్ కరుగుతుంది, రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయి. పెసర మొలకల్లో.. మల్టీవిటమిన్లు, ఎంజైమ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. పెసర అట్టు అంటే.. ఇష్టం ఉండని వాళ్లు ఎవరుంటారు చెప్పండి. మీరు టేస్టీ.. టేస్టీ పెసర దోశ తింటూనే, ఈజీగా బరువు తగ్గొచ్చు. ప్రొటీన్లతో నిండి ఉన్న పెసర పప్పును ఆహారంలో చేర్చుకోవడం వల్ల జీర్ణ శక్తి మెరుగుపడుతుంది. ఫైబర్‌తో పాటు పొటాషియం, మెగ్నీషియం, ఐరన్, ఫోలేట్, విటమిన్ బి6.. వంటి పోషకాలు కూడా పుష్కలంగా లభిస్తాయి.

# ఈ నూనెలతో మసాజ్ చేస్తే.. అందం చెక్కు చెదరదు

ప్రకాశవంతమై చర్మంతో.. ఎలాంటి మచ్చలు లేకుండా మెరిసిపోవాలని ప్రతి అమ్మాయి కోరుకుంటుంది. అందంగా కనిపించడం కోసం.. ఇంట్లో పాటించే చిట్కాలతో పాటు పార్లర్‌లో ఫేషియల్స్, క్లెన్సింగ్, బ్లీచింగ్ వంటి చేయించుకుంటూ ఉంటారు. హెల్తీ ఫుడ్ కూడా తింటూ ఉంటారు. మన సౌందర్యాన్ని పెంపొందించడానికి, చర్మ కాంతిని పెంచడానికి.. కొన్ని సహజ నూనెలు కూడా సహాయపడతాయి. వీటితో ముఖానికి మసాజ్ చేస్తే.. గ్లోయింగ్ స్కిన్ సొంతం చేసుకోవచ్చని నిపుణులు అంటున్నారు.

చందనం నూనె.. చందనం నూనెతో ముఖంపై ఏర్పడిన ముడతలు, గీతలను తొలగించుకోవచ్చు. అలాగే చందనంలో ఉన్న పోషకాలు చర్మాన్ని మృదువుగా మారుస్తాయి. దీన్ని కేవలం చర్మానికే కాకుండా జుట్టుకి కూడా రాసుకోవచ్చు. ఫలితంగా వెంట్రుకలు మృదువుగా మారడంతో పాటు నల్లగా నిగనిగలాడతాయి.

మునగ నూనె.. మునగ నూనెలో ఉండే యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి చర్మం



నవయవ్వనంగా, ఆరోగ్యంగా కనిపించేలా చేస్తాయి. అలాగే ఇందులోని విటమిన్ 'సి' కొలాజెన్ ఎక్కువగా ఉత్పత్తయ్యేలా చేసి చర్మం ముడతలు పడకుండా సంరక్షిస్తుంది. దీంతో నవయవ్వనంగా మెరిసిపోవచ్చు. మునగ నూనెలో విటమిన్ సి, ఇ సమృద్ధిగా లభిస్తాయి. ఇవి చర్మంపై ఉండే మచ్చలు పూర్తిగా తొలగిపోయేలా చేస్తాయి. మీరు మొటిమల మచ్చల కారణంగా ఇబ్బంది పడుతుంటే.. రోజూ మునగ నూనెతో ముఖానికి మసాజ్ చేస్తే చాలు.

బాదం నూనె.. స్నానం చేయడానికి ముందు శరీరానికి బాదం నూనె రాసుకొని బాగా మసాజ్ చేసుకోండి. ఇందులోని పోషకాలు చర్మానికి తేమనందిస్తాయి. చిన్న వయసులోనే వృద్ధాప్య ఛాయలు ఇబ్బంది పెట్టే వారికి బాదం నూనె మేలు చేస్తుంది. ఇందులోని పోషకాలు యాంటీ ఏజింగ్ కారకాలుగా పనిచేస్తాయి. దీన్ని తరచూ రాసుకోవడం వల్ల ముడతలు కూడా మాయమవుతాయి. దీన్ని చర్మానికి నలుగులా రాసుకుంటే మృతకణాలు తొలగిపోతాయి. చర్మం తాజాగా మారుతుంది.

అవిసె నూనె.. అవిసె నూనె.. చర్మానికి తేమ అందించి తాజాగా మెరిసిపోయేలా చేస్తుంది. తరచూ ఎండలో తిరిగేవారి చర్మం టాన్ పట్టి నిర్జీవంగా కనిపిస్తుంది. వీరు ఉలవపిండిలో కాస్త అవిసెనూనె కలిపి ఒంటికి పట్టించి నలుగు పెట్టండి. రక్త ప్రసరణ బాగా జరుగుతుంది. టాన్ తగ్గి ఒంటి ఛాయ మెరుగుపడుతుంది. మీకు డార్క్ సర్కిల్స్ ఉంటే.. అవిసె నూనె తీసుకుని కళ్ల చుట్టూ అప్లై చేయండి. సమస్య పరిష్కారం అవుతుంది.

# పీఎఫ్ ఖాతాదారులకు అలర్ట్..




ప్రావిడెంట్ ఫండ్ నుంచి మీరు డబ్బులు తీసుకోవాలనుకుంటున్నారా? అయితే, వెంటనే తీసుకోండి. తాజాగా ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ ఈపీఎఫ్ఓ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కరోనా సమయంలో తీసుకొచ్చిన విత్ డ్రా ఫెసిలిటీని ఆపేస్తున్నట్లు ఓ నివేదిక తెలిపింది. ఆ వివరాలు తెలుసుకుందాం.

పీఎఫ్ ఖాతాదారులకు బిగ్ అలర్ట్. ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ఓ) తాజాగా కీలక నిర్ణయం తీసుకున్నట్లు ఎకనామిక్ టైమ్స్ పేర్కొంది. కోవిడ్ మహమ్మారి విజృంభించిన క్రమంలో కోవిడ్ అడ్వాన్స్ పేరుతో తమ రిటైర్మెంట్ ఫండ్ నుంచి కొంత తీసుకునేందుకు తెచ్చిన విత్ డ్రా ఫెసిలిటిని నిలిపివేసినట్లు పేర్కొంది. అయితే, ఈ విషయంపై ఈపీఎఫ్ఓ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. అయితే, ఎవరైనా పీఎఫ్ ఖాతా నుంచి డబ్బులు తీసుకోవాలని భావిస్తే వెంటనే తీసుకోవడం మంచిది. ఈ విషయంపై ఈపీఎఫ్ఓ అధికారిక ప్రకటన వచ్చినట్లయితే ఆ తర్వాత తీసుకోవడం కుదరదు. 2020 ఏడాదిలో కరోనా వైరస్ మన దేశంలో విజృంభించింది. దీంతో లాక్‌డౌన్ పెట్టాల్సిన పరిస్థితులు వచ్చాయి. ఈ క్రమంలో పీఎఫ్ ఖాతాదారులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఈపీఎఫ్ తమ ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్ నుంచి రెండు సార్లు డబ్బులు తీసుకునేందుకు కోవిడ్ విత్ డ్రా ఫెసిలిటీ తీసుకొచ్చింది. ఈ మేరకు 2020, మార్చిలో ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ యోజన లో భాగంగా ఈ ఫెసిలిటీ తీసుకొచ్చినట్లు పేర్కొంది. ఈ మేరకు కేంద్ర కార్మిక శాఖ.. ఎంప్లాయిమెంట్ ఇన్ ఎప్లాయింస్ ప్రావిడెంట్ ఫండ్ స్కీమ్ 1952 లో కీలక మార్పులు చేసింది. ప్యారాగ్రాఫ్ 68ఎల్ లోని సబ్ ప్యారా 3 లో సవరణలు చేసి అధికారిక గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నిబంధనల ప్రకారం.. మూడు నెలల పాటు ప్రాథమిక వేతనాలు, డియర్ నెస్ అలవెన్స్‌ల మేరకు లేదా ఈపీఎఫ్ ఖాతాల సభ్యుని క్రెడిట్ లో ఉన్న మొత్తంలో 75 శాతం వరకు ఏది తక్కువైతే అది తీసుకునేందుకు అవకాశం కల్పించారు.

అక్టోబర్‌లో 15. 29 లక్షల కొత్త ఖాతాలు.. ఈ ఏడాది అక్టోబర్ నెలలో కొత్తగా 15. 29 లక్షల పీఎఫ్ ఖాతాలు తెరిచినట్లు ఈపీఎఫ్ఓ తెలిపింది. గత ఏడాది ఇదే సమయంతో పోలిస్తే ఇది 18. 22 శాతం అధికమని పేర్కొంది. ఈ మేరకు డిసెంబర్ 20వ తేదీన పేరోల్ డేటా విడుదల చేసింది. అలాగే అక్టోబర్, 2023 లో మొత్తం 7. 72 లక్షల మంది కొత్త సభ్యులు ఈపీఎఫ్ఓకు చెందిన సోషల్ సెక్యూరిటీ స్కీమ్ కిందకు వచ్చినట్లు పేర్కొంది. గతేడాదితో పోలిస్తే ఇది 6. 07 శాతం అధికమని పేర్కొంది.

# నోటీసులు పంపిస్తున్న ఐటీ శాఖ..




ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు బిగ్ అలర్ట్. ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్‌కు సంబంధించి పలువురు ట్యాక్స్ పేయర్స్‌కి అడ్వైజరీలు పంపిస్తోంది. ఐటీఆర్ ఫైలింగ్‌లో వివరాలు సరిపోలకుండా అన్న వారికి ఈ అడ్వైజరీలు వస్తున్నట్లు ఐటీ శాఖ సోషల్ మీడియా ద్వారా తెలిపింది. మరి మీకూ వచ్చాయేమో తెలుసుకోండి.

పన్ను చెల్లింపుదారులకు అలర్ట్. ఆదాయపు పన్ను శాఖ తాజాగా కీలక ప్రకటన చేసింది. ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్ ఫైలింగ్ చేసినప్పుడు తెలిపిన వివరాలకు సంబంధించి పలువురు ట్యాక్స్ పేయర్స్‌కు అడ్వైజరీ పంపిస్తున్నట్లు తెలిపింది. ఐటీఆర్‌లో పేర్కొన్న వివరాలు, రిపోర్టింగ్ ఎంటిటీల నుంచి వచ్చిన వివరాలు సరిపోలకపోయినట్లయితే వారికి ఈ అడ్వైజరీ పంపిస్తున్నట్లు తెలిపింది. రిపోర్టింగ్ ఎంటిటీల్లో బ్యాంకులు, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్లు, స్టాక్ మార్కెట్ ప్లేయర్స్, మ్యూచువల్ ఫండ్లు, ప్రాపర్టీ రిజిస్ట్రార్స్ వంటివి ఉన్నాయి.

'ట్యాక్స్ రిటర్న్స్ ఫైల్ చేసిన తర్వాత వాటిని సెంట్రల్ ప్రాసింగ్ సెంటర్ ప్రాసెసింగ్ చేస్తుంది. అందులో ఏదైనా తప్పులు లేదా వడ్డీ రేట్లు, హౌస్ ప్రాపర్టీ ఆదాయం, టీడీఎస్ క్రెడిట్ క్లెయిమ్‌లో తేడాలు వంటివి గుర్తించినప్పుడు ఆయా ట్యాక్స్ పేయర్స్‌కు ఈ అడ్వైజరీ పంపిస్తున్నాం. ట్యాక్స్ పేయర్స్‌కు పంపిస్తున్నది నోటీసులు మాత్రం కాదు. ఐటీఆర్‌లో పేర్కొన్న వివరాలు, రిపోర్టింగ్ ఎంటిటీల ద్వారా వచ్చిన సమాచారంలో తేడాలు గమనించినప్పుడు అలాంటి వారికి ఈ అడ్వైజరీలు అందిస్తున్నాం.' అని ట్యాక్స్ విభాగం తెలిపింది. ట్యాక్స్ పేయర్స్‌కు అందిస్తున్న ఈ సమాచారం లక్ష్యం.. ఐటీ డిపార్ట్‌మెంట్ కంప్లయన్స్ పోర్టల్‌లో ఆన్‌లైన్‌లో వారి అభిప్రాయాన్ని అందించడానికి వారికి అవకాశం కల్పించడమేనని ఐటీ విభాగం తెలిపింది. అవసరమైతే ఇప్పటికే దాఖలు చేసిన వారి రిటర్నులను సవరించడం లేదా దాఖలు చేయకపోతే రిటర్నును దాఖలు చేయడం వంటి అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపింది. ట్యాక్స్ పేయర్స్ తమకు అందిన అడ్వైజరీ ప్రకారం స్పందించాలని కోరింది.

అడ్వైజరీ వస్తే ట్యాక్స్ పేయర్స్ ఏం చేయాలి?

పన్ను చెల్లింపుదారులు అడ్వైజరీ అందినట్లయితే వారు సంబంధిత ఐటీ శాఖ పోర్టల్ ద్వారా ఫీడ్‌బ్యాక్ అందించాలి. అవసరమైతే రివైజ్డ్ రిటర్న్స్ ఫైల్ చేయాలి. ఒక వేళ ఇప్పటివరకు ఐటీ రిటర్న్స్ ఫైల్ చేయకపోతే ఇప్పుడు చేయాల్సి ఉంటుంది. అయితే, ఈ బిలెటెడ్ రిటర్న్స్ ఫైల్ చేసేందుకు ఈ ఆర్థిక ఏడాదికి 2023-24 కోసం డిసెంబర్ 31 లోపు ఫైల్ చేయాల్సి ఉంటుంది.

# ఐటీ దిగ్గజం విప్రో కీలక నిర్ణయం..




దేశంలో మళ్లీ కరోనా కేసులు పెరుగుతున్నాయి. రోజు రోజుకు కొత్త కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఐటీ దిగ్గజం విప్రో కీలక నిర్ణయం తీసుకుంది. తమ ఉద్యోగులు కరోనా బారిన పడకుండే ఫ్లెక్సిబుల్ వర్క్ ప్లేస్ విధానాన్ని తీసుకొస్తున్నట్లు తెలిపింది. ఆ వివరాలు తెలుసుకుందాం. దేశవ్యాప్తంగా కరోనా మహమ్మారి మళ్లీ విజృంభిస్తోంది. కొత్త వేరియంట్ జేఎన్1 భయపడుతోంది. ఈ నేపథ్యంలో ఐటీ దిగ్గజం విప్రో కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగులు వైరస్ బారినపడకుండా తగు చర్యలు తీసుకుంటోంది. అందుకోసం ఫ్లెక్సిబుల్ వర్క్ ప్లేస్ విధానాన్ని అవలంభిస్తున్నట్లు తెలిపింది. క్లయింట్ల అవసరాలకు అనుగుణంగా, వృత్తి పరమైన వృద్ధి కోసం ఉద్యోగుల శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇచ్చేందుకు సౌకర్యవంతమైన పని ప్రదేశాన్ని కల్పించనున్నట్లు పేర్కొంది. 'గత నవంబర్ నెల నుంచి పూర్తి స్థాయిలో వ్యాక్సిన్ తీసుకున్న ఉద్యోగులు వారానికి మూడు రోజుల పాటు ఆఫీసులకు వస్తున్నారు. ప్రస్తుతం కరోనా మళ్లీ పెరుగుతున్న క్రమంలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ఆఫీసుల్లో అన్ని రకాల అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటే పని వాతావరణాన్ని కల్పిస్తున్నాం.' అని విప్రో ఓ ప్రకటనలో తెలిపింది. మన దేశంలో డిసెంబర్ 23వ తేదీన ఒక్క రోజులోనే కొత్తగా 752 కరోనా కేసులు వచ్చాయి. 2023, మే 21 తర్వాత చూసుకుంటే ఒక్క రోజులే నమోదైన కరోనా కేసుల సంఖ్య ఇదే అత్యధికం. మే 21వ తేదీన ఒక్క రోజులోనే 3,420 కొత్త కేసులు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్య శాఖ డేటా సూచిస్తోంది. మరోవైపు.. కరోనా కేసులు పెరుగుతున్న క్రమంలో మరోసారి ఆందోళన నెలకొంది. ఈ క్రమంలో ఐటీ కంపెనీలైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, టెక్ మహీంద్రా వంటివి సైతం తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అయితే, ఎలాంటి వివరాలు బయటకు రాలేదు. ఆదివారం వరకం కొత్త వేరియం జేఎన్1 సబ్ వేరియంట్ కేసులు మొత్తం 63 నమోదయ్యాయి. అందులో ఒక్క గోవాలోనే 34 వచ్చాయి. అలాగే మహారాష్ట్రలో 9, కర్నాటకలో 8, కేరళలా 6, తమిళనాడులో 4, తెలంగాణలో 2 కొత్త వేరియంట్ కేసులు వచ్చినట్లు తెలుస్తోంది.




# ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్‌కు దెబ్బ మీద దెబ్బ..

భారత్‌లోని రెండో అతిపెద్ద ఐటీ కంపెనీ ఇన్ఫోసిస్ పరిస్థితి రోజురోజుకూ క్షీణిస్తోంది. ఇప్పటికే ఆర్థిక మాంద్యం దెబ్బకు ఐటీ కంపెనీలు తీవ్ర అనిశ్చితిలో చిక్కుకుపోగా.. లాభాదాయాలు తగ్గుతున్నాయి. మరోవైపు ఇప్పుడు బిలియన్ డాలర్ల డీల్ రద్దు కావడంతో ఇన్ఫోసిస్ పరిస్థితి మూలిగే నక్కమీద తాటిపండు పడ్డట్లు.. అన్న చందంగా తయారైంది. ఇన్ఫోసిస్ సంస్థకు దెబ్బ మీద దెబ్బ తగిలినట్లయింది. ఇప్పటికే ఒక భారీ ప్రాజెక్ట్ రద్దు అయి ఐటీ రంగంలో హాట్ టాపిక్‌గా మారిన ఇన్ఫోసిస్‌కు మరో షాక్ తగిలింది. కృత్రిమ మేధ ప్రాజెక్ట్ రద్దు అయిందన్న వార్తలతో ఇన్ఫోసిస్ మార్కెట్ విలువ సుమారు రూ. 7200 కోట్లు పతనమైంది. డిసెంబర్ 26న స్టాక్ మార్కెట్లలో ఆ సంస్థ షేర్లు క్షీణించాయి. దీంతో ఇన్ఫీ మార్కెట్ క్యాప్ ఒక్కరోజే రూ. 7200 కోట్లకుపైగా తగ్గింది. గత సెషన్లో మార్కెట్ ముగిసే సమయంలో ఇన్ఫోసిస్ షేరు ధర రూ. 1562తో పోలిస్తే 1.12 శాతం తగ్గి రూ. 1544 వద్ద ముగిసింది. హించనటువంటి కార్పొరేట్ పరిణామాల నేపథ్యంలో అత్యంత బలమైన ఐటీ రంగ సంస్థలు కూడా బలహీ నంగా ఉండటం.. ప్రస్తుత ఐటీ మార్కెట్‌కు పరిస్థితికి అద్దం పడుతుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు విశ్లేషకులు.

షేరు పతనం ఎందుకు?

ఇన్ఫోసిస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ క్షీణతకు ఒక అంతర్జాతీయ కంపెనీతో కుదుర్చుకున్న ఒప్పందం రద్దు అవ్వడమే అని తెలుస్తోంది. ఇన్ఫోసిస్ 15 సంవత్సరాల పాటు కంపెనీ ప్లాట్‌ఫామ్స్, కృత్రిమ మేధ సొల్యూషన్స్‌పై పని చేసేందుకు ఒక అంతర్జాతీయ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకుంది. ఆర్థిక మాంద్యం భయాలు, మార్కెట్లలో అనిశ్చితి కారణంగా తాజాగా 1.5 బిలియన్ డాలర్లు ( భారత కరెన్సీలో రూ. 12,450 కోట్లు) విలువైన ఒప్పందాన్ని సదరు కంపెనీ రద్దు చేసుకుంది.

అప్రమత్తంగా ఇన్వెస్టర్లు..

ఈ డీల్ రద్దు కావడంతో ఇన్వెస్టర్లు అప్రమత్తం అయ్యారు. ప్రాజెక్ట్ క్యాన్సిల్ ఇన్ఫోసిస్ షేర్లపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపిస్తాయన్న అంచనాలతో మదుపరులు షేర్లను విక్రయించారు. ఇన్ఫీ కొత్త తరం టెక్నాలజీల్లోకి విస్తరించేందుకు ఈ భాగస్వామ్యం దోహదం చేస్తుందని చాలా మంది ఊహించారు. ప్రాజెక్ట్ క్యాన్సిల్ అవ్వడంతో ఇన్ఫీ ఆదాయ మార్గాలు, వృద్ధి అంచనాలపై నెగెటివ్ ఎఫెక్ట్ చూపింది.

# సైనిక అభిమానులకు చైనా వార్నింగ్

పొరుగు దేశం చైనా.. తన సైనిక ఆయుధాలకు సంబంధించిన ఫోటోలను, వివరాలను సోషల్ మీడియా వేదికల్లో కొందరు పోస్ట్ చేస్తున్నట్లు గుర్తించింది. దీంతో ఇవి దేశ భద్రతకు ప్రమాదకరమని, ఇటువంటి చర్యల వల్ల శత్రువులకు సులువుగా మన ఆయుధాల వివరాలు, స్థావరాల గురించి సమాచారం అందుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో చైనా నిఘా వర్గాలు కీలక ప్రకటన చేశాయి. ఫోటోలను పోస్ట్ చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. దేశంలోని సున్నితమైన సైనిక పరికరాల ఫోటోలను ఆన్‌లైన్‌లో పోస్ట్ చేయవద్దని, అవి జాతీయ భద్రతకు ప్రమాదం కలిగిస్తాయని సైనిక ఔత్సాహికులను చైనా హెచ్చరించింది. సీఎన్ఎన్ నివేదిక ప్రకారం.. వియ్‌చాట్‌లో చైనా కౌంటర్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ ఈ హెచ్చరికను పోస్ట్ చేసింది. వందల మిలియన్ల మంది యూజర్లు ఉన్న వీబో వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా సున్నితమైన సైనిక పరికరాల గురించి పెద్ద ఎత్తున సమాచారం వ్యాప్తి చెందుతుందనే ఆందోళన వ్యక్తం చేసిందని తెలిపింది. తన బలగాలను చైనా వేగంగా ఆధునీకరిస్తున్నందున ఈ ఫోటోలు సాధారణ సైట్‌గా మారాయి.

'ఇది మంచి అభిరుచి.. కానీ మీరు చాలా జాగ్రత్తగా ఉండాలి. కొంతమంది ఔత్సాహికులు జాతీయ రక్షణకు సంబంధించిన సమాచారాన్ని చట్టవిరుద్ధంగా పొందడం, వాటిని ఇంటర్నెట్‌లో ప్రసారం చేయడం ద్వారా జాతీయ సైనిక భద్రతను తీవ్రంగా ప్రమాదంలో పడేస్తున్నారు' అని చైనా ప్రభుత్వ భద్రతా మంత్రిత్వ శాఖ వీచాట్‌లో పేర్కొన్నట్లు సీఎన్ఎన్ పేర్కొంది. 'సైనిక విమానాశ్ర యాలు, నౌకాశ్రయాలు, జాతీయ రక్షణ,సైనిక పారిశ్రామిక విభాగాలపై దృష్టి సారించి.. వారు నిర్దేశించిన మార్గాల్లో ప్రయాణించే ఫెర్రీలు లేదా విమానాలల్లో టెలిఫోటో లెన్స్‌లు లేదా డ్రోన్‌లతో రహస్యంగా ఫోటో తీశారు' గూఢచారి సంస్థ తెలిపింది. మొదటిసారి లేదా అప్పుడప్పుడు నేరస్థులు హెచ్చరికను మాత్రమే అందుకుంటారు కానీ నియమాన్ని ఉల్లంఘించి పునరావృతం చేసే వారికి ఏడేళ్ల వరకు జైలు శిక్ష విధించబడుతుంది' అని ఏజెన్సీ స్పష్టం చేసింది. ఈ ఫోటోలు విమాన వాహక నౌకల వంటి సైనిక పరికరాలలో సాంకేతిక వివరాలను, పురోగతిని బహిర్గతం చేయగలవని.. పోరాట ప్రభావాన్ని



విశ్లేషించడానికి ప్రత్యర్థి దళాలు ఉపయోగించవచ్చని హైలెట్ చేసింది. స్థావరాలు, సైనిక పరికరాల వివరాలను బహిర్గతం చేయడం ద్వారా రక్షణ ప్రణాళికను ప్రభావితం చేస్తుంది అని పేర్కొంది. సైనిక పరికరాలను రహస్యంగా చిత్రీకరించడానికి టెలిఫోటో లెన్స్‌లు, డ్రోన్‌ల వంటి ప్రొఫెషనల్ పరికరాలను ఉపయోగించిన నేరస్థులకు శిక్ష తప్పదని హెచ్చరించినట్టు నివేదిక తెలిపింది. 2021లో ఫుజియాన్ ఎయిర్‌క్రాఫ్ట్‌ను రహస్యంగా చిత్రీకరించిన ఓ వ్యక్తికి దేశ రహస్యాలను అక్రమంగా పొందారనే ఆరోపణలతో చైనా జైలు శిక్ష విధించింది.

# పొగమంచుతో హైవేపై రోడ్డు ప్రమాదం..

ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగితే స్థానికులు ఏం చేస్తారు. ఆ ప్రమాదానికి గురైన వాహనాల నుంచి గాయపడిన వారిని బయటికి తీసి.. ఆస్పత్రికి తరలించి ప్రాణాలు కాపాడుతారు. ఘటనకు సంబంధించిన విషయాన్ని వారి కుటుంబ సభ్యులకు తెలియజేస్తారు. అయితే ఇక్కడ మాత్రం అంతా రివర్స్ అయింది. ఓ వైపు.. ఘోర రోడ్డు ప్రమాదం జరిగి ఆ వాహన డ్రైవర్ తీవ్ర దుఃఖంలో ఉండగా.. స్థానికులు మాత్రం అందులో నుంచి కోళ్లను ఎత్తుకెళ్లారు. ఉత్తర భారతంలో చలి పులి భయపెడుతోంది. ఉదయం అయినా దట్టమైన పొగమంచు వీడటం లేదు. ఈ క్రమంలోనే రోడ్లపై ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగానే ఆగ్రా ఎక్స్‌ప్రెస్‌వేపై ఇవాళ ఉదయం కొన్ని వాహనాలు ఢీకొన్నాయి. అయితే ఈ వాహనాల్లో ఓ కోళ్ల వ్యాన్ కూడా ఉంది. అయితే ఓ వైపు ప్రమాదం జరిగి.. ఆ వాహనదారులు ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుండగా.. మరోవైపు.. స్థానికులు చేతివాటం ప్రదర్శించారు. వ్యాన్ నుంచి కోళ్లను ఎత్తుకెళ్లిపోయారు. వ్యాన్ డోర్లను పగలగొట్టి మరీ స్థానిక ప్రజలు కోళ్లను ఎత్తుకెళ్లడం తీవ్ర సంచలనంగా మారింది. దీనికి సంబంధించిన వీడియోను అక్కడే ఉన్న ఓ వ్యక్తి సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్ల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దట్టమైన పొగమంచు కారణంగా ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రా ఎక్స్‌ప్రెస్‌వేపై బుధవారం ఉదయం పలు వాహనాలు ఒకదాన్ని ఒకటి ఢీకొన్నాయి. అయితే ఆ వాహనాల్లో కోళ్ల లోడ్‌తో వెళ్తున్న ఓ ట్రక్కు కూడా ఉంది. అయితే అది గమనించిన వాహనదారులు, స్థానికులు ఆ ట్రక్కులో ఉన్న కోళ్లను తాళాలు పగలగొట్టి మరీ ఎత్తుకెళ్లడం సంచలనంగా మారింది. ఇక కొందరు అయితే ఒకేసారి నాలుగైదు కోళ్లను చేతిలో పట్టుకుని పారిపోయారు. మరికొందరు ఏకంగా సంచుల్లో వేసుకుని అక్కడి నుంచి జారుకున్నారు. అయితే అక్కడే ఉన్న ఆ ట్రక్కు డ్రైవర్.. తన వాహనం నుంచి కోళ్ళు ఎత్తుకెళ్లద్దని వారికి విజ్ఞప్తి చేసినా.. ఎవరూ వినలేదు. అయితే ఈ ఘటనకు సంబంధించిన వీడియోను ఓ వ్యక్తి తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఆగ్రా నుంచి కాస్గంజ్‌కు వెళ్తున్న ఓ కోళ్ల ట్రక్కు ఢిల్లీ సమీపంలోని జర్నా నాలా వద్ద దట్టమైన పొగమంచు కారణంగా ప్రమాదానికి గురైంది. ఈ దుర్ఘటనలో ఒకరు మృతి చెందగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదానికి గురైన వాహనాల్లో కోళ్లను తరలించే ట్రక్కు ఉంది. దాని డ్రైవర్ సునీల్ కుమార్ గాయపడగా.. తనను కాపాడాలని కేకలు వేశాడు. అయితే అది పట్టించుకోని స్థానికులు ఆ ట్రక్కులో ఉన్న కోళ్లను వాహనదారులు, స్థానికులు ఎగబడి మరీ ఎత్తుకెళ్లారు. అయితే రూ.2.5 లక్షల విలువ చేసే కోళ్లు ఉన్నాయని డ్రైవర్ సునీల్ కుమార్ తెలిపాడు. ఈ ఘటనతో తనకు తీవ్ర నష్టం వాటిల్లిందని డ్రైవర్ వాపోయాడు. ఈ ఘటనతో సమీపంలో ఉన్న జేవార్ పోలీస్ స్టేషన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. గాయపడిన వారిని స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు.

# కన్నడ వివాదం.. బెంగళూరులో ఉద్రిక్తత

కర్ణాటకలో మరోసారి కన్నడ భాష పరిరక్షణ ఉద్యమం తలెత్తింది. అన్ని దుకాణాలు, హోటళ్లు, రెస్టారెంట్ల ముందు ఉండే సైన్ బోర్డులపై కన్నడలోనే పేర్లు రాయాలని రాజధాని బెంగళూరులో కన్నడ పరిరక్షణ సంఘాల నేతలు రెచ్చిపోయారు. నేమ్ బోర్డులను చించేసి.. హోటళ్లు, రెస్టారెంట్లు, దుకాణాలపై దాడులకు దిగారు. దీంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కర్ణాటకలో మరో వివాదం చెలరేగింది. అన్ని దుకాణాల ముందు ఉండే సైన్ బోర్డులపై కన్నడ భాషనే ఉపయోగించాలనే డిమాండ్ వెల్లువెత్తింది. ఈ క్రమంలోనే స్పందించిన బెంగళూరు కార్పొరేషన్.. అందరు దుకాణదారులకు ఆదేశాలు జారీ చేసింది. నిర్ణీత గడువులోగా దుకాణాల ముందు ఉండే నేమ్ బోర్డులపై కన్నడ భాషలో పేర్లు రాయాలని ఆదేశాలు జారీ చేసింది. అయితే కొందరు కన్నడ పరిరక్షణ సంఘాల నేతలు హిందీ, ఇంగ్లీష్ భాషల్లో ఉన్న బోర్డులను ధ్వంసం చేయడం, తొలగించడం చేస్తున్నారు. దీంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రాజధాని బెంగళూరు తీవ్ర ఆందోళనలు, నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. అన్ని దుకాణాలు, హోటళ్లు, రెస్టారెంట్లు తమ సైన్ బోర్డుల్లో స్థానిక కన్నడ భాషనే ఉపయోగించాలని ఇటీవలే బృహత్ బెంగళూర్ మున్సిపాలిటీ పాలికే ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో బెంగళూరులో కన్నడ రక్షా వేదికకు చెందిన కార్యకర్తలు ఓ హోటల్‌ను ధ్వంసం చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు.. కన్నడ రక్షా వేదిక కార్యకర్తలను అడ్డుకున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 వ తేదీలోగా బెంగళూరు నగరంలోని వాణిజ్య సంస్థలు, హోటళ్లు, రెస్టారెంట్లు.. తమ నేమ్ బోర్డులపై 60 శాతం కన్నడ భాషను ఉపయోగించాలని ఇటీవలె బృహత్ బెంగళూర్ మున్సిపాలిటీ పాలికే అధికారులు ఆదేశాలు జారీ చేశారు. లేని పక్షం లో ఆ దుకాణం ట్రేడ్ లైసెన్స్‌ను రద్దు చేస్తామ ని.. ఆపై చట్టపరమైన చర్యలు కూడా తీసుకుం టామని హెచ్చరికలు జారీ చేసింది. గతంలో ముఖ్యమం త్రిగా ఉన్నప్పుడు ప్రస్తుత సీఎం సిద్ధ రామయ్య కన్నడ భాషను బాగా ప్రమోట్ చేసే వారు. కర్ణాటకలో నివసించేవారు ఎక్కువగా కన్నడ భాషను ఉపయోగించాలని కోరారు. కన్న డను ప్రోత్సహించేందుకు ఏర్పాటైన ప్రభుత్వ యంత్రాంగం ఆరు నెలల్లోగా కన్నడ నేర్చుకోవాలని బ్యాంకు అధికారులకు ఆదేశాలు కూడా ఇచ్చింది. ఇక బెంగళూరు మెట్రో స్టేష న్లలో హిందీ పేర్లను టేప్‌తో కప్పి ఉంచడం గత కాం గ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలోనే జరిగింది.

# దేశంలో 109 కి చేరిన జేఎన్ 1 వేరియంట్..



దేశంలో కరోనా మహమ్మారి రోజురోజుకూ తీవ్రంగా వ్యాప్తి చెందుతోంది. కొత్తగా దేశంలో 529 కొవిడ్ కేసులు బయటపడినట్లు కేంద్రం తెలిపింది. కరోనా ధాటికి మరో ముగ్గురు బలయ్యారు. ఇక జేఎన్ 1 వేరియంట్ కూడా దేశంలో వేగంగా విజృంభిస్తోంది. ఇప్పటికే దేశంలో 109 జేఎన్ 1 కేసులు వెలుగు చూసినట్లు కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. దేశంలో కరోనా కొత్త వేరియంట్ జేఎన్ 1 వేగంగా విస్తరిస్తోంది. ఇప్పటివరకు దేశంలో మొత్తం 109 జేఎన్ 1 సబ్ వేరియంట్ కేసులు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. మరోవైపు.. గత 24 గంటల్లో దేశంలో 529 కరోనా కేసులు వెలుగు చూసినట్లు తెలిపింది. కొవిడ్ బారిన పడి మరో ముగ్గురు మృత్యువాత పడినట్లు పేర్కొంది. ఈ కొత్త కేసులతో కలిపి దేశంలో మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 4093 కి చేరినట్లు వివరించింది. ఇక కరోనాతో చనిపోయిన ముగ్గురిలో ఇద్దరు కర్ణాటకకు చెందిన వారు కాగా.. మరొకరు గుజరాత్‌కు చెందిన వారిగా గుర్తించారు. కరోనా కొత్త వేరియంట్ జేఎన్ 1 ఇప్పటివరకు దేశంలోని 7 రాష్ట్రాల్లో వెలుగుచూసింది. ప్రస్తుతం దేశంలో 109 కేసులకు పెరిగాయి. ఇందులో అత్యధికంగా గుజరాత్‌లో నమోదయ్యాయి. గుజరాత్‌లో జేఎన్ 1 వేరియంట్‌కు సంబంధించిన 34 కేసులు వెలుగు చూశాయి. ఇది కాకుండా గోవాలో 18, కర్ణాటకలో 8, మహారాష్ట్రలో 7, కేరళ 5, రాజస్థాన్ 5, తమిళనాడు 4, తెలంగాణ 2.. జేఎన్ 1 వేరియంట్ కేసులు బయటపడ్డాయి. ఇక కేరళలో గత 24 గంటల్లో 353 మంది రోగులు కరోనా బారిన పడ్డారు. అయితే కేరళలో ఒక్కరోజే 495 మంది రోగులు కోలుకోవడం ఉపశమనం కలిగి స్తోంది. గత 24 గంటల్లో కర్ణాటకలో 74 మందికి, తమిళనాడులో 14 మందికి, గుజరాత్‌లో 9 మందికి కరోనా వైరస్ సోకింది.

మరోవైపు కరోనా వైరస్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో తజాగా కర్ణాటక ప్రభుత్వం కొత్త సలహా జారీ చేసింది. దీని ప్రకారం ప్రస్తుతం కరోనా సోకిన వ్యక్తులు 7 రోజుల పాటు హోమ్ ఐసోలేషన్‌లో ఉండాల్సి ఉంటుందని సిద్ధరామయ్య ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. కరోనా సోకిన వ్యక్తితో పరిచయం ఉన్న వ్యక్తుల పట్ల ఆరా తీయాలని ఆదేశాలు జారీ చేశారు. ఇక బుధవారం ఉదయం 8 గంటల వరకు కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ వివరాలు జారీ చేసింది. దేశంలో ఇప్పటివరకు మొత్తం 4.50 కోట్ల కరోనా కేసులు నమోదయ్యాయని.. మరణాల సంఖ్య 5,33,340 కి పెరిగింది.



# పకడ్బందీగా కొనసాగుతున్న మేడారం మహా జాతర

మేడారం: తెలంగాణ కుంభమేళా మేడారం మహా జాతర పకడ్బందీగా కొనసాగుతున్నది. సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణను ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మేడారం జాతర ఏర్పాట్లను గురువారం ఉదయం బైక్ ల పై జిల్లా కలెక్టర్ దివాకర ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. మేడారం జంపన్న వాగు వద్ద భక్తుల స్నానాలకు గల ఏర్పాట్లను, పరిసర ప్రాంతాల పారిశుద్ధ్యం స్వయంగా తిరిగి పరిశీలించిన మంత్రి పలు సూచనలు చేశారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జాతర సందర్భంగా భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పెద్ద ఎత్తున భక్తులు వచ్చే మహా జాతరలో తప్పిపోయిన వ్యక్తులను తిరిగి వారి కుటుంబానికి చేర్చే దిశగా తప్పిపోయిన వ్యక్తుల ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మేడారం మహా జాతర సందర్భంగా పారిశుధ్య చర్యలు కట్టుదిట్టంగా నిర్వహించడం జరుగుతున్నది. జాతరలో పారిశుధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చిన ప్రభుత్వం ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగిస్తుందని అన్నారు. మేడారం పరిసరాలతో పాటు భక్తుల దర్శనానికి వెళ్లే అన్ని సెక్టార్లలో పరిశుభ్రత పాటించడం జరుగుతున్నది, అమ్మవారి గద్దెల వద్ద శానిటేషన్ సిబ్బందితో ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టడం జరిగింది, అధికారుల నిరంతర పర్యవేక్షిస్తూ గద్దెల వద్ద బెల్లం, భక్తులు సమర్పించే మొక్కలు ఎప్పటికప్పుడు తొలగిస్తున్నారని పేర్కొన్నారు

# మేడారం జాతర గిరిజనుల మహాకుంభమేళా



మేడారం: మేడారం సమ్మక్క-సారక్క జాతర సందర్భంగా కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జువల్ ఓరం, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ప్రత్యేకంగా గద్దెలను దర్శించుకుని మొక్కులు సమర్పించారు. సందర్భంగా రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దనసరి అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆలయ ప్రధాన ద్వారం వద్ద కేంద్ర మంత్రులకు ఘన స్వాగతం పలికారు. గిరిజన సంప్రదాయ డోలు,డప్పుల నడుమ ఆలయంలోకి తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తల్లులకు నిలువెత్తు బంగారం సమర్పించి మొక్కులు చెల్లించారు. తదనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జువల్ ఓరం మాట్లాడుతూ, సమ్మక్కసారక్క జాతర దేశంలోనే అతిపెద్ద గిరిజన పండుగ. ఇది గిరిజనుల మహాకుంభంగా నిలుస్తోంది. సుమారు 20 ఏళ్ల క్రితం నేను ఇక్కడికి వచ్చాను. ఇప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు మళ్లీ ఈ పవిత్ర జాతరకు రావడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో నిధులు అందిస్తోందని తెలిపారు. జాతర నిర్వహణకు సహకరిస్తూనే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు పాత మిత్రులని, పార్లమెంటులో కలిసి పనిచేసిన అనుభవం ఉందని గుర్తు చేశారు. గిరిజన సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ధర్తీ ఆబా గిరిజన గ్రామ ఉత్కర్ష్ అభియాన్ కింద 1 లక్ష కోట్లు పీఎం జన్-మన్ యోజన కింద 24,000 కోట్లు, తెలంగాణకు 23 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయి హయాంలో గిరిజన వ్యవహారాల ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటై, తొలి క్యాబినెట్ మంత్రిగా తాను బాధ్యతలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. భగవాన్ బిర్సా ముండా వంటి గిరిజన వీరుల త్యాగాలను దేశం గౌరవిస్తోందని అన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ, ఈ జాతర గిరిజన ప్రజల అతిపెద్ద పండుగ. నెల రోజుల పాటు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి లక్షలాది భక్తులు ఇక్కడికి వస్తారని తెలిపారు. జాతర ఏర్పాట్లలో భాగస్వాములైన రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఈ ప్రాంత అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ములుగు, లక్నవరం, మేడవరం, తాడ్వాయి, బొగత జలపాతం ప్రాంతాల పర్యాటక అభివృద్ధికి 80 కోట్లు, రామప్ప దేవాలయ అభివృద్ధికి 140 కోట్లు, ఈ ఏడాది జాతర నిర్వహణకు 3.70 కోట్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. సమ్మక్క-సారక్క పేరుతో 890 కోట్లతో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు కానుందని, పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. త్వరలో ప్రధాని చేతుల మీదుగా ప్రారంభించు కుంటామని వెల్లడించారు. లక్షలాది మంది వచ్చే ఈ మహాజాతరలో భక్తులకు కనీస వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందిస్తూ, అంకితభావంతో పనిచేస్తున్న అధికారులు, మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.

# మోమో గోదాం అగ్ని ప్రమాదంలో 21కి చేరిన మృతుల సంఖ్య

## మరో 28 మంది ఆచూకీ తెలియకుండా పోవడంతో ఆందోళన

కోల్‌కతా:కోల్‌కతా దక్షిణ 24 పరగణాల జిల్లాలోని మోమో ఆహార పదార్థాల గోదాంలో సోమవారం అగ్నిప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య 21కి చేరుకుంది. మరో 28 మంది ఆచూకీ తెలియాల్సి ఉంది. దీంతో మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. అక్కడి పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, అలాగే రాజకీయ నాయకుల పర్యటన నేపథ్యంలో.. బుధవారం అర్ధరాత్రి నుంచి ఆ ప్రాంతంలో నిషేధాజ్ఞలు విధించామని పోలీసులు తెలిపారు. జనవరి 26(సోమవారం) గణతంత్ర దినోత్సవం వేళ పశ్చిమ బెంగాల్ రాష్ట్ర రాజధాని కోల్‌కతాలో జరిగిన భారీ అగ్నిప్రమాదం ఘోర విషాదాన్ని మిగిల్చింది. సోమవారం ఉదయం 3 గంటలకు ఆనంద్‌పూర్ ప్రాంతంలోని రెండు ఆహార గోదాంలలో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న వెంటనే అక్కడికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది.. మంటలను ఆర్పేందుకు తీవ్రంగా శ్రమించారు. అయితే గోదాం లోపల పొడి ఆహార పదార్థాలతో పాటూ మండే వస్తువులు అధికంగా ఉండడంతో మంటలు వేగంగా వ్యాపించాయి. గంటల తరబడ్గి÷ర్ సిబ్బంది ప్రయత్నం చేసినా మంటలు అదుపులోకి రాలేదు. చాలా సమయం తర్వాత అగ్నిమాపక సిబ్బంది అందులో చిక్కుకున్న వారి కోసం గాలింపులు చేపట్టగా తొలి రోజు 16 మంది మృతదేహాలు లభ్యమయ్యాయి. తాజాగా గురువారం మరో ఐదు మృతదేహాలను గుర్తించారు. దీంతో మృతుల సంఖ్య 21కి చేరింది. మిగతా

వారి కోసం గాలింపు చేపడుతున్నారు. అయితే మృతదేహాలను గుర్తించడం కష్టంగా ఉన్నందున.. డీఎన్ఏ ఆధారంగా మృతదేహాల గుర్తింపు చేపడుతున్నామని అధికారులు చెబుతున్నారు. ఇక ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు మోమో కంపెనీ రూ. 10 లక్షల పరిహారం ప్రకటించింది. అంతేకాకుండా వారి కుటుంబాలకు ప్రతి నెలా ఆర్థిక సహాయం, వారి పిల్లల చదువు బాధ్యతలు భరిస్తామని వెల్లడించింది.

# తెలంగాణలో పట్టణ పోరుకు రంగం సిద్ధం !

వార్డుల్లో మళ్లీ దావత్‌ల జోరు అందుకోనుంది. ఎన్నికల్లో మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు కాంగ్రెస్ పార్టీ తన చేతులో ఉన్న అధికారాన్ని అడ్డంగా వాడుకుంటుం డటంపై బిఆర్ఎస్, బిజెపిల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. ఎన్నికల షెడ్యూల్ వెలువడడంతో పోటీ చేయాలనుకొనే ఆశావహులు మద్దతు కూడగట్టు కునేందుకు ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించారు.



ఎన్నికలంటే రాజకీయ పార్టీలకు పండగ. సవాళ్లు, ప్రతి సవాళ్లతో కాలం గడిపేయవచ్చు. అనుయాయులను గెలిపించుకునేందుకు ఆరాటపడం తప్ప మరోటి ఉండదు. మొన్నటికి మొన్న తెలంగాణలో గ్రామాల్లో పంచాయితీ ఎన్నికల సందడి ముగిసింది. ఇప్పుడు మున్సిపల ఎన్నికలకు నగారా మోగడంతో రాజకీయ పార్టీల్లో హడావిడి జోరందుకుంది. పార్టీ పరంగానే ఎన్నికలు జరగనున్న కారణంగా అధికార, విపక్ష పార్టీలు రాజకీయంగా పట్టు సాధించాలంటే మున్సిపాలిటీల్లో పదవులను గెల్చుకోవాల్సి ఉంటుంది. తమ పార్టీ అభ్యర్థులను నిలబెట్టడం, గెలిపించుకోవడం కోసం గట్టి ప్రయత్నాలు చేయనున్నారు. దీంతో పట్టణాలు, గ్రేటర్ హైదరాబాద్ ఇప్పుడు రాజకీయ రణక్షేత్రాలు కానున్నాయి. మొత్తంగా మున్సిపల్ పోరు మొదలైంది. తాజాగా ఎన్నికల కమిషన్ మంగళవారం షెడ్యూల్ విడుదల చేసింది. మంగళవారం సాయంత్రం నుంచే కోడ్ అమల్లోకి వచ్చింది. బుధవారం నుంచి నామినేషన్ల ఘట్టం మొదలయ్యింది. పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయడంతోపాటు ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నద్ధమైంది. మొత్తంగా పంచాయితీ తరవాత ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది. 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారికంగా విడుదల చేశారు. ఫిబ్రవరి 11న పోలింగం నిర్వహిస్తారు. రీ పోలింగ్ అవసరమైన చోట్ల 12న జరుపుతారు. వెంటనే ఎన్నికల కోడ్ అమల్లోకి రాగా, నేటినుంచే నామినేషన్ల స్వీకరణ మొదలు కానుంది. ఈ ఎన్నికల పక్రియ ద్వారా మొత్తం 52 లక్షల 43 వేల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ప్రజాస్వామ్య పండుగలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కమిషనర్ ఈ సందర్భంగా కోరారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఈనెల 28వ తేదీ బుధవారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం అయ్యింది. అభ్యర్థులు తమ నామినేషన్లను జనవరి 30వ తేదీ సాయంత్రం 5:00 గంటల వరకు దాఖలు చేయవచ్చు. జనవరి 31న నామినేషన్ల పరిశీలన చేపట్టి, అదే రోజు సాయంత్రం అర్హత పొందిన అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. ఫిబ్రవరి 3వ తేదీ మధ్యాహ్నం 3:00 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. అనంతరం తుది బరిలో నిలిచే అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తారు. అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎస్పీలు, పోలీసు కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని సమావేశం నిర్వహించారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. 31న అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన అనంతరం అర్హత పొందిన వారి జాబితా ప్రకటిస్తారు. ఫిబ్రవరి 3.. నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు కాగా ఫిబ్రవరి 11న పోలింగ్ నిర్వహిస్తారు. రీపోలింగ్ ఎక్కడైనా ఉంటే ఫిబ్రవరి 12న నిర్వహిస్తారు. ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితం ప్రకటిస్తారు. ఫిబ్రవరి 16న మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక జరుగుతుంది. ఫిబ్రవరి 16న కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక చేపడతారు. మున్సిపల్ ఎన్నికల్లో 53 లక్షల మందికి పైగా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు కమిషనర్ తెలిపారు. షెడ్యూల్ విడుదలతో పార్టీలు తమ అభ్యర్థులను గెలిపించుకొని పట్టణాలపై పట్టు సాధించేందుకు ఆయా పార్టీలు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. షెడ్యూల్ రావడంతో తమ ప్రయత్నాల్లో అభ్యర్థులు తలమునకల య్యారు. సాధారణంగా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత మాత్రమే అభ్యర్థులు ఖర్చుకు మొగ్గు చూపుతారు. పురపోరులో పాల్గొనదల్చిన అభ్యర్థులు ఇప్పటికే భారీగా ఖర్చు పెట్టారు. ఇప్పుడు నోటిఫికేషన్ రావడంతో మళ్లీ ఖర్చులకు తెరలేవనున్నది. ఇదిలా ఉంటే పట్టు నిరూపించుకోవాలని ప్రధాన పార్టీలు తహతహ లాడుతున్నాయి. పార్టీ గుర్తింపు ఎన్నికలే అయినా తమ అభ్యర్థులను గెలిపించు కునేందుకు ప్రయత్నాలు అప్పుడే మొదలు పెట్టాయి. ఇకపోతే రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటించడంతో నామినేషన్ల పర్వం కూడా మొదలయ్యింది. ఒకే రోజు పోలింగ్, ఓట్ల లెక్కింపు, అదే రోజు ఫలితాల వెల్లడి చేపట్టబోతున్నారు. పట్టణాలు, వార్డుల్లో మళ్లీ దావత్‌ల జోరు అందుకోనుంది. ఎన్నికల్లో మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు కాంగ్రెస్ పార్టీ తన చేతులో ఉన్న అధికారాన్ని అడ్డంగా వాడుకుంటుం డటంపై బిఆర్ఎస్, బిజెపిల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. ఎన్నికల షెడ్యూల్ వెలువడడంతో పోటీ చేయాలనుకొనే ఆశావహులు మద్దతు కూడగట్టు కునేందుకు ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించారు. తమ వర్గాలు, గ్రూపులను పోగేసుకోవడంతో పాటు తమ ప్రాతినిధ్యాన్ని బలపర్చాలని ముఖ్య కార్యకర్తలు, అనుచరులను కోరుతున్నారు. రిజర్వేషన్లు ఖరారు కావడంతో కొందరు అభ్యర్థులు తమ భార్యలను రంగంలోకి దింపే ప్రయత్నాలు చేస్తున్నారు. ఆయా పార్టీల పెద్దలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులను ప్రసన్నం చేసుకొని ఎలాగైనా పోటీలో నిలిచేందుకు యత్నిస్తున్నారు. ఓటర్లను కూడా ప్రసన్నం చేసుకొనే పనిలో పడ్డారు. అభ్యర్థులకు కేవలం రెండు వారాలు మాత్రమే ప్రచారానికి సమయం దొరుకుతోంది. ఒకింత మంచిదే అయినప్పటికీ ఎన్నికల ఖర్చు తడిసి మోపెడు అవుతుందనే బాధ కూడా అభ్యర్థుల్లో ఉంది.

# అశ్రునయనాల మధ్య అజిత్ అంత్యక్రియలు

## ప్రభుత్వ లాంఛనాలతో దివంగత నేతకు వీడ్కోలు

## కేంద్రహోంమంత్రి అమిత్ షా తదితరుల నివాళి



ముంబై: అశ్రునయనాల మధ్య దివంగత మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ అంత్యక్రియలు ముగిశాయి. గురువారం ఉదయం పుణెలోని బారామతి సమీపంలోగల విద్యా ప్రతిష్ఠాన్ మైదానంలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలను నిర్వహించారు. పవార్ పెద్దకుమారుడు అంత్యక్రియలను నిర్వహించారు. అంతకముందు.. కేంద్ర మంత్రి అమిత్ షా, బీజేపీ చీఫ్ నితిన్ నబిన్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ శ్రద్ధాంజలి ఘటించారు. తమ అభిమాన నేతకు తుది వీడ్కోలు పలికేందుకు ప్రతిష్ఠాన్ మైదానానికి ప్రజలు పోటెత్తడంతో ఆ ప్రాంతం జనసంద్రాన్ని తలపించింది. ప్రభుత్వ లాంఛనాల నడుమ తండ్రి చితికి ఆయన కుమారుడు నిప్పంటించారు. అజిత్ పవార్‌కు తుది వీడ్కోలు పలుకుతూ ఆయన భార్య సునేత్ర, ఇతర కుటుంబ సభ్యులు కన్నీటిపర్యంతమయ్యారు. అజిత్ పవార్‌ను

కోల్పోయినందుకు పార్టీ నేతలు, అభిమానులు శోకసంద్రంలో మునిగిపోయారు. బుధవారం ఉద్యం విమాన ప్రమాదంలో మరణించిన మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎన్సీపీ నేత అజిత్ పవార్ అంత్యక్రియలు బారామతిలోని విద్యా ప్రతిష్ఠాన్ గ్రౌండ్‌లో ప్రభుత్వ లాంఛనాలతో చేపట్టారు.



# ప్రపంచ ఆశాకిరణం భారత్

దిల్లీ: ఆత్మవిశ్వాసం తొణికిసలాడుతున్న భారతదేశం ఇప్పుడు ప్రపంచానికి ఒక ఆశాకిరణంగా, ఆకర్షణ కేంద్రంగా మారుతోందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. మన ప్రజాస్వామ్యం, జనసంఖ్య పరంగా మనకున్న బలం ప్రపంచానికి గొప్ప ఆశాభావాన్ని కలిగిస్తోందని చెప్పారు. ఐరోపా సమాఖ్య (ఈయూ)తో ఇటీవల కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) బృహత్తరమైనదని, దేశంలోని తయారీదారులకు దీనిద్వారా మరిన్ని అవకాశాలు లభించనున్నాయని చెప్పారు. వీటిని వారు అందిపుచ్చుకుని సామర్థ్యాన్ని పెంచుకోవాలని అభిప్రాయపడ్డారు. బడ్జెట్ సమావేశాలను పురస్కరించుకుని ఆనవాయితీ ప్రకారం గురువారం పార్లమెంటు ప్రాంగణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. "పారిశ్రామిక దిగ్గజాలు, తయారీదారులు ఎలాంటి ఉదాసీనతకు తావులేకుండా ఉత్పత్తుల నాణ్యతపై దృష్టి సారించాలి. ఈయూలోని 27 దేశాల్లో మనం అత్యుత్తమ నాణ్యతతో ఉత్పత్తుల్ని విక్రయించి లాభాలతోపాటు అక్కడివారి మనసుల్లో చోటు దక్కించుకునేందుకు అవకాశం ఉంది. అది దశాబ్దాలపాటు మన బంధాలపై సానుకూల ప్రభావం చూపిస్తుంది. దేశం పేరుతో పాటు ఉత్పత్తి పేరు గర్వకారణంగా నిలుస్తుంది. సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌పై మనదేశం వేగంగా దూసుకుపోతోంది. సంస్కరణల ఆవిష్కరణలో ఎంపీలు సానుకూలంగా తమవంతు కృషి చేస్తున్నారు. వారికి నా కృతజ్ఞతలు.



# పరిశుభ్రమైన గాలితోనే నిజమైన అభివృద్ధి



- స్పష్టమైన లక్ష్యంతో శాస్త్రీయ విధానం అవలంబిస్తున్న తెలంగాణ
- నివాస ప్రాంతాల్లోని పరిశ్రమలతో భద్రత, ఆరోగ్య ప్రమాదాలు
- గాలి నాణ్యత పర్యవేక్షణకు రాష్ట్రంలో 40 కొత్త స్టేషన్లను ఏర్పాటు
- త్వరలో గాలి నాణ్యత డాష్ బోర్డులను ప్రారంభిస్తాం
- కాలుష్య ఫిర్యాదులపై వేగంగా స్పందించేందుకు ప్రత్యేక బృందాలు
- గాలి నాణ్యత సదస్సులో డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్: పరిశుభ్రమైన గాలితోనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది అందుకే ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం స్పష్టమైన లక్ష్యంతో శాస్త్రీయ విధానాన్ని అనుసరిస్తుందనీ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్ర ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని కల్పించేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ ముందుకు వెళుతుందని అన్నారు. రాష్ట్ర ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో మఱ్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి విభాగం లో 'గాలి నాణ్యత సూచీ మరియు గాలి నాణ్యత నిర్వహణ' అంశంపై ఏర్పాటు చేసిన సదస్సులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సదస్సు స్పష్టమైన, ఉన్నత లక్ష్యం ఆరోగ్యవంతమైన తెలంగాణ కోసం స్వచ్ఛమైన గాలి అన్నారు. నేడు తెలంగాణ దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలలో ఒకటి, హైదరాబాద్ ఐటీ, లైఫ్ సైన్సెస్, తయారీ, ఆవిష్కరణల కేంద్రంగా ఎదిగింది, ఈ అభివృద్ధి మనకు గర్వకారణం అని తెలిపారు.అదే సమయంలో ఇది మనపై బాధ్యతను కూడా మోపుతుంది అన్నారు. అభివృద్ధి మరియు పర్యావరణ పరిరక్షణను ఎదురెదురుగా నిలబెట్టలేం, అవి చేతులు కలిపి ముందుకు నడవాలి అని డిప్యూటీ సీఎం అన్నారు.÷స్థిర అభివృద్ధి ద్వారా మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక లక్ష్యాన్ని సాధించాలనే దృఢ సంకల్పంతో మా ప్రభుత్వం పనిచేస్తోందనీ తెలిపారు. అదే సమయంలో జలాశయాల పునరుద్ధరణ, సహజ వనరుల సంరక్షణ, గాలి నాణ్యత మెరుగుదలపై కూడా తమ ప్రభుత్వం పెద్ద ఎత్తున పెట్టుబడులు పెడుతోందనీ డిప్యూటీ సీఎం తెలిపారు. ఎందుకంటే శుభ్రమైన గాలి లేకుండా జరిగే అభివృద్ధి నిజమైన ప్రగతి కాదు, అది కేవలం ఆలస్యమైన నష్టం మాత్రమే అని వివరించారు. గాలి నాణ్యత ఒక పర్యావరణ సూచీ మాత్రమే కాదు,అది ప్రజారోగ్య సూచీ, అది ఉత్పాదకత సూచీ మరియు అది ఆర్థిక సూచీ కూడా అన్నారు. 2024 'స్టేట్ ఆఫ్ గ్లోబల్ ఎయిర్ రిపోర్ట్' సహా ప్రపంచ స్థాయి అధ్యయనాలు ఈ సమస్య తీవ్రతను స్పష్టంగా చూపుతున్నాయి అని తెలిపారు. నేడు గాలి కాలుష్యం, అధిక రక్తపోటు తర్వాత, ప్రపంచంలో మరణాలకు రెండో ప్రధాన కారణంగా మారిందనీ, ప్రతి ఏడాది 80 లక్షలకు పైగా అకాల మరణాలకు ఇది కారణమవుతోంది అన్నారు.

# కీలక అప్డేట్






రజనీకాంత్.. ఇండియన్ సినిమా లెజండరీ నటుల్లో ఒకరు. సామాన్య బస్సు కండక్టర్ నుంచి సూపర్ స్టార్ గా ఎదిగిన ఆయన జీవితం ఎందరికో ఆదర్శం.. ఆయన సినీ ప్రస్థానం స్ఫూర్తిదాయకం. నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన తలైవర్ లైఫ్ స్టోరీ తెరపైకి రానుందని కొన్నాళ్ల క్రితం ప్రచారం జరిగింది. కానీ ఎలాంటి ప్రకటన రాలేదు.. ఆ తర్వాత దీని గురించి ఎక్కడా వార్తలు రాలేదు. తాజాగా రజనీ బయోపిక్ పై ఆయన కుమార్తె సౌందర్య కీలక అప్డేట్ ఇచ్చారు. సౌందర్య రజనీకాంత్ నిర్మాణంలో రూపొందిన 'విత్ లవ్' సినిమా విడుదలకు సిద్ధమైంది. ఈ మూవీ ప్రమోషన్స్ లో భాగంగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె.. తలైవర్ ఫ్యాన్స్‌కి గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలోనే తన తండ్రి ఆటోబయోగ్రఫీ రానుందని, ఇప్పటికే వర్క్ స్టార్ట్ చేసినట్లు తెలిపారు. ఎప్పుడొచ్చినా రజనీ బయోపిక్ వరల్డ్ వైడ్ సెన్సేషన్ క్రియేట్ చేస్తుందని పేర్కొన్నారు. సూపర్ స్టార్ కూతురుగా ఉండటం అంత తేలికైన విషయం కాదని సౌందర్య ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

సౌందర్య దర్శకత్వంలో రజనీకాంత్ హీరోగా 'కోచ్చాడయాన్' అనే యానిమేటెడ్ పీరియాడిక్ మూవీ చేసిన సంగతి తెలిసిందే. 2014లో భారీ అంచనాలతో వచ్చిన ఈ చిత్రం.. బాక్సాఫీస్ దగ్గర పరాజయం పాలైంది. అయినప్పటికీ కోచ్చాడయాన్ లాంటి సినిమా తీస్తారా? అని ప్రశ్నించగా.. అలాంటి యానిమేషన్ ఫిలిమ్స్ తీయడానికి తాను ఎగ్జైటింగ్‌గా ఉన్నానని సౌందర్య రజనీకాంత్ చెప్పారు. అప్పట్లో ఆ టెక్నాలజీ పెద్దగా అందుబాటులో లేదని, కానీ ఈరోజు అవకాశాలు అపారంగా ఉన్నాయన్నారు.

సౌందర్య రజనీకాంత్ గతంలో 'నరసింహ', 'బాబా', 'చంద్రముఖి', 'శివకాశి', 'మజా', 'పందెం కోడి', 'శివాజీ' వంటి సినిమాలకు గ్రాఫిక్ డిజైనర్ గా వర్క్ చేశారు. 2010లో 'గోవా' అనే చిత్రాన్ని నిర్మించారు. 'కోచ్చాడయాన్' తర్వాత ధనుష్ హీరోగా 'ఎఖా 2' సినిమాని తెరకెక్కించారు. ఇప్పుడు 'విత్ లవ్' అనే రొమాంటిక్ ఎంటర్టైనర్ కు నిర్మాతగా వ్యవహరించారు. ఇందులో 'టూరిస్ట్ ఫ్యామిలీ' డైరెక్టర్ అభిషన్ జీవింత్ హీరోగా నటించగా.. అనస్వర రాజన్ హీరోయిన్ గా నటించింది. మదన్ డైరెక్ట్ చేసిన ఈ చిత్రం ఫిబ్రవరి 6న రిలీజ్ కానుంది.

# మాస్టర్ మైండ్





యావత్ సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమా 'వారణాసి'. సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా దర్శకధీరుడు ఎస్.ఎస్ రాజమౌళి తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ అడ్వెంచర్ మూవీ ఇది. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాపై అంచనాలు భారీ స్థాయిలో ఉన్నాయి. అదే సమయంలో ఎప్పుడు విడుదల చేస్తారనే దానిపైనా పెద్ద ఎత్తున చర్చలు జరుపుతున్నాయి. ఈ నేపథ్యంలో వారణాసి వేదికగా ఈ మూవీ రిలీజ్ డేట్ పై సోషల్ మీడియాలో ఓ న్యూస్ వైరల్ అవుతోంది.

వారణాసిలోని మైదాగిన్‌లో 'ఏప్రిల్ 7, 2027' అనే డేట్ తో కొన్ని హోర్డింగ్స్ దర్శనమిచ్చినట్లుగా నెట్టింట కొన్ని ఫోటోలు చక్కర్లు కొడుతున్నాయి. అందులో ఎక్కడా 'వారణాసి' సినిమా పేరు మెన్షన్ చేయలేదు. అటు రాజమౌళి పేరు గానీ, ఇటు మహేష్ బాబు పేరు గానీ లేదు. కాకపోతే ఆ హోర్డింగుల బ్యాగ్రౌండ్ థీమ్ 'వారణాసి' సినిమాతో మ్యాచ్ అవుతుండటంతో.. ఇది మూవీ రిలీజ్ డేట్ అయ్యుంటుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. టైటిల్ కు తగ్గట్టుగానే అదే నగరంలో ఈ హోర్డింగ్స్ కనిపించడం దీనికి మరింత బలం చేకూరేలా చేసింది.'వారణాసి' చిత్రాన్ని 2027లోనే ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ప్రభాస్ - సందీప్ రెడ్డి వంగా 'స్పిరిట్' సినిమా విడుదల కోసం 2027 మార్చి 5వ తేదీని ఫిక్స్ చేసిన సంగతి తెలిసిందే. దీంతో వారణాసి సినిమా రిలీజుపై రూమర్స్ పుట్టుకొచ్చాయి. అయితే చిత్ర యూనిట్ మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ వచ్చే ఏడాదే థియేటర్లలోకి తీసుకొస్తామని మరోసారి స్పష్టం చేశారు. అందుకే రాజమౌళి ఏప్రిల్ 7వ తేదీని ఖరారు చేశారేమో అని అభిమానులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.

# డేట్ ఫిక్స్



మెగాస్టార్ చిరంజీవికి ఓ చిన్న లోటు ఎప్పుటి నుండో ఉంది. తన ఇంట్లో అందరూ ఆడపిల్లే అని ఒక మనవడు పుడితే బాగుండునని ఆయన అనుకునేవారు. రామ్ చరణ్, ఉపాసన దంపతులకు తొలుత అమ్మాయి పుట్టింది. ఆమెకు క్లీంకార అనే పేరు పెట్టారు. అయితే.. ఒక్క మనవడు పుడితే బాగుండునని చిరంజీవి దంపతులు అనుకుంటూ ఉన్నారు. ఆ కోరిక ఇప్పుడు తీరుతోంది. దీపావళి సమయంలో ఉపాసన సీమంతాన్ని కుటుంబ సభ్యుల సమక్షంలో జరిపినప్పుడు రామ్ చరణ్, ఉపాసన దంపతులకు కవలలు పుట్టబోతున్నారనే వార్త బయటకొచ్చింది.ఇప్పుడు ఆ విషయంలో మరింత క్లారిటీ వచ్చింది. ఉపాసన ఈసారి జన్మనివ్వబోతోంది ఓ పాప, బాబుకి అని తెలిసింది. అంతే కాదు ప్రసవం తేదీ కూడా బయటకు వచ్చింది. జనవరి 31న ఉపాసన కవలలకు జన్మనివ్వబోతోందని చిరంజీవి సన్నిహితులు ద్వారా తెలిసింది. ఇది మెగా ఫ్యాన్స్‌కి చాలా పెద్ద గుడ్ న్యూస్ కానుంది. వారసుడి కోసం ఎదురుచూస్తున్న మెగాస్టార్ చిరంజీవి కోరిక కూడా నెరవేరనుంది.

# పెళ్లి కాదు



'కలర్ ఫోటో' హీరో సుహాస్, 'లిటిల్ హార్ట్స్' ఫేమ్ శివానీ నగరం జంటగా నటించిన తాజా చిత్రం 'హే భగవాన్'. 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్' తర్వాత వీరిద్దరి కాంబోలో రూపొందుతున్న సినిమా ఇది. గోపీ అచ్చర దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. సీనియర్ నటుడు నరేష్ ప్రధాన పాత్రలో నటిస్తుండగా.. యాంకర్ స్రవంతి చొక్కారపు ఓ కీలక పాత్ర పోషిస్తోంది. తాజాగా రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేసి, టీజర్ లాంచ్ చేశారు. 'హే భగవాన్' చిత్రాన్ని ఫిబ్రవరి 20న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన టీజర్ లాంచ్ ఈవెంట్ లో చిత్ర బృందం సందడి చేసింది. సుహాస్ మాట్లాడుతూ "మందాడి" సినిమా క్లైమాక్స్ షూటింగ్ 1000 మందితో జరుగుతోంది. ఈ రోజు టీజర్ లాంచ్ ఉండడం వల్ల నన్ను వదిలారు. అందుకు వాళ్లకు చాలా థాంక్స్ చెబుతున్నా. టీజర్ లాంచ్ పోస్టర్ రిలీజ్ చెయ్యగానే, మళ్లీ అలాంటి సినిమానేనా అని నాకు కొన్ని మేసేజ్‌లు వచ్చాయి. నా గత సినిమాలతో పోలిస్తే ఈ మూవీ డిఫరెంట్‌గా ఉంటుంది. నేను ఈ సినిమాలో చచ్చిపోను.. నా లవర్ కి ఇంకొకరితో పెళ్లి అవ్వదు. అన్నిటి కంటే ముఖ్యంగా నేను పేదోడిని కాదు" అని సరదాగా అన్నారు.

"ఈ సినిమాలో నేను కామెడీ బాగా చేశాను. నరేష్, వెన్నెల కిషోర్, సుదర్శన్ అందరూ నవ్వించే పాత్రలు చేశారు. ఈ సినిమా అవుట్ అండ్ అవుట్ ఎంటర్టైన్‌మెంట్ విత్ కంటెంట్. ఇక నుంచి నా సినిమాలు అందర్నీ అలరిస్తాయి. ఫిబ్రవరి 20న 'హే భగవాన్' సినిమా రిలీజ్ అవుతుంది. నా కెరీర్‌లో పెద్ద బ్రేక్ అవుతుందని నమ్ముతున్నాను. వంశీ నందిపాటి, బన్నీవాస్ కు థ్యాంక్స్. 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్' సినిమా నుంచి నాకు వారితో పరిచయం ఉంది. వాళ్లు యాడ్ అయిన తరువాత నేను రిలాక్స్ అయిపోయాను. నిర్మాత నరేంద్ర రెడ్డి ఎక్కడా రాజీపడకుండా ఈ సినిమా నిర్మించారు. ఈ సినిమా బ్లాక్‌బస్టర్ అవుతుందనే నమ్మకం ఉంది" అని సుహాస్ చెప్పారు.

# దీపికా స్థానంలో...

ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ తెరకెక్కించిన సినిమా 'కల్కి 2898AD'. దీని పార్ట్-2 కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే ఇప్పుడు సడన్ గా ఈ సినిమా నుంచి రెండు క్రేజీ గాసిప్స్ వినిపిస్తున్నాయి. అందులో ఒకటి షూటింగ్ గురించి అయితే, మరొకటి హీరోయిన్ గురించి. ఇందులో నిజమెంతనేది తెలియదు కానీ.. వచ్చే నెలలోనే సెట్స్‌పైకి వెళ్లనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే ప్రభాస్ కాల్షీట్స్ కేటాయించినట్లు చెబుతున్నారు. మరోవైపు దీపికా పదుకునే స్థానంలో మరో స్టార్ హీరోయిన్ ని ఎంపిక చేసినట్లు టాక్ వినిపిస్తోంది. ప్రభాస్ ప్రస్తుతం హను రాఘవపూడి దర్శకత్వంలో 'ఫౌజీ'.. సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్ లో 'స్పిరిట్' సినిమాల్లో నటిస్తున్నారు. 'రాజాసాబ్' రిజల్ట్ ని మర్చిపోడానికి వీలైనంత త్వరగా ఈ రెండు చిత్రాల నుంచి ఏదైనా ప్రమోషనల్ కంటెంట్ రిలీజ్ చేయాలని అభిమానులు ఆశిస్తున్నారు. మరోవైపు 'సలార్ 2', 'కల్కి 2' ప్రాజెక్ట్స్ విషయంలోనూ క్లారిటీ ఇవ్వాలని కోరుకుంటున్నారు. ఇలాంటి టైంలో శ్రుతి హాసన్ బర్త్ డే సందర్భంగా బుధవారం(జనవరి 28) ఓ స్పెషల్ పోస్టర్ వచ్చింది. శౌర్యంగపర్వం కోసం, 'సలార్ 2' సెట్స్ లో తిరిగి అడుగుపెట్టడం కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నామని చిత్ర బృందం పేర్కొంది. దీంతో ఒక్కసారిగా 'సలార్ 2' హ్యాష్ ట్యాగ్ ట్రెండింగ్ లోకి వచ్చేసింది.'కల్కి 2898AD' సినిమాలో దీపికా పదుకొణే కథానాయికగా నటించింది. అయితే క్రియేటివ్ డిఫరెన్సెస్ కారణంగా ఆమెను ఈ ఫ్రాంచైజీ నుంచి తప్పించారు. 'కల్కి 2'లో దీపికా భాగం కాదని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. దీంతో ఆమె స్థానంలో ఎవరిని తీసుకుంటారు? అనే చర్చ నడిచింది. ఈ క్రమంలో పలువురు హీరోయిన్ల పేర్లు తెర మీదకు వచ్చాయి. ఇప్పుడు 'కల్కి 2' షూటింగ్ స్టార్ట్ కాబోతోందని వార్తలు వస్తుండటంతో, హీరోయిన్ ని కూడా ప్రకటిస్తారేమో అనే టాక్ మొదలైంది. ఇందులో భాగంగా సాయి పల్లవి పేరు గట్టిగా వినిపిస్తోంది. ఎలాంటి క్లిష్టమైన పాత్ర అయినా, తన సహజమైన నటనతో మెప్పించడంలో సాయి పల్లవి దిట్ట. ఇప్పుడు 'కల్కి 2'లో సుమతి పాత్రకి న్యాయం చేయగలదని అభిమానులు కూడా భావిస్తున్నారు. నిజంగానే సాయి పల్లవిని ఫైనల్ చేశారా? లేదా మరో అగ్ర కథానాయికని ఎంపిక చేస్తారా? అనే విషయంపై మరికొన్ని రోజుల్లో క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వైజయంతీ మూవీస్ బ్యానర్ లో భారీ బడ్జెట్ తో ఈ ప్రాజెక్ట్ తెరకెక్కనుంది. ప్రభాస్ తో పాటుగా అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దిశా పటానీ ఇతర ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారు.





# జరిగింది మరొకటి

తన చిరకాల మిత్రుడు ఆంటోనీ తటిల్‌తో కీర్తి సురేశ్ వివాహం జరిగిన సంగతి తెలిసిందే! వీరిద్దరూ ఇరు కుటుంబాల అంగీకారంతో 2024లో మూడుముళ్ల బంధంతో ఒకటయ్యారు. వీరిద్దరి పెళ్లై ఏడాది దాటింది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో వివాహ వేడుక గురించి కీర్తి సురేశ్ మాట్లాడారు.

'15 ఏళ్ళ ప్రేమ మాది. ఇరువైపులు అంగీకారం దొరుకుతుందని పెళ్లి అంత వైభవంగా జరుగుతుందని కలలో కూడా అనుకోలేదు. కచ్చితంగా పారిపోయి పెళ్లి చేసుకుంటామనే అనుకున్నాను. కానీ, ఇంట్లో అంగీకరించడంతో అంతా ఘనంగా జరిగింది. దీనితో కాదు అనుకున్నది జరిగింది. అందుకే మా వివాహ వేడుకలో నేను చాలా భావోద్వేగానికి గురయ్యాను. వేదికపై కాసేపు అయితే నా నోట మాట రాలేదు. 15 ఏళ్ల ప్రేమ 30 సెకన్లలో తాళి కట్టే సమయంలో కళ్లముందు కదిలింది. దీంతో ఆనందభాష్పాలు ఆగలేదు. ఆంటోనీది కూడా నాలాంటి పరిస్థితే. తను కూడా ఇదంత జరుగుతుందని నమ్మలేకపోయాడు. అందుకే అతడు కూడా ఎమోషనల్ అయ్యాడు. మొదటిసారి ఆంటోనీ కళ్లల్లో నీళ్లు చూశాను. ఇది ఓ అందమైన ప్రయాణంస అని కీర్తి తన జర్నీని గుర్తు చేసుకున్నారు. డిసెంబర్ 2024లో కీర్తి సురేశ్, ఆంటోని తటిల్ వివాహం హిందూ, క్రిస్టియన్ సంప్రదాయాల ప్రకారం వివాహం చేసుకున్నారు. డిసెంబర్ 12న హిందూ సంప్రదాయం, 15న క్రైస్తవ పద్ధతిలో వారి పెళ్లి జరిగిన సంగతి తెలిసిందే!



# తొలిసారి



టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్, కోలీవుడ్ సెన్సేషనల్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ కాంబినేషన్లో భారీ బడ్జెట్ మూవీ తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. 'ఏఏ-23' వర్కింగ్ టైటిల్ తో తెరకెక్కుతున్న ఈ మూవీపై అంచనాలు ఊహకందని స్థాయికి వెళ్ళిపోయాయి. ఇంకా షూటింగ్ కూడా మొదలవ్వకముందే, కేవలం ఒక చిన్న అనౌన్స్‌మెంట్ వీడియోతోనే ఈ ప్రాజెక్ట్ ఇండియన్ సినిమా చరిత్రలో సరికొత్త రికార్డును క్రియేట్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచింది.ఈ సినిమా ప్రకటన కోసం విడుదల చేసిన గ్లింప్స్ వీడియోకు ఇన్‌స్టాగ్రామ్‌లో ఏకంగా 3.55 మిలియన్లకు (35 లక్షలకు) పైగా వ్యూస్ వచ్చాయి. ఇండియాలో ఒక సినిమా అనౌన్స్‌మెంట్ వీడియోకు ఈ స్థాయిలో సోషల్ మీడియాలో వ్యూస్ రావడం ఇదే మొదటిసారి కావడం విశేషం. సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ అందించిన పవర్ ఫుల్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఈ వీడియోను మరో లెవెల్‌కు తీసుకెళ్లింది. ఆ మ్యూజిక్ వింటుంటేనే ఫ్యాన్స్‌కు పూనకాలు వస్తుండటంతో, ప్రతి ఒక్కరూ ఆ ఆడియోను వాడుతూ రీల్స్ చేసేస్తున్నారు.

Uttejitha:-Printed,editor,Pablished And owned By M.chandrasek her.46-801u2.Budhawerpeta.kurnool.andrapradesh.pin 518002.printed At Uttejitha -Printers.Kurnool.Ap.cell 9440140418. RNI ApTEEL2008/24570.